ప్రభావతి

12885

ప్రభావతి

రచయిత:-

శ్రీ కె. వి. అప్పలాచార్యగారు.

(Medico) L. I. M.

కృతజ్ఞత:-

అన్ని విషయాలలోనూ, ప్రోత్సాహకర్తలైన,

ఆత్మబంధుమిత్రులందరికీ.....!

పబ్లిషరు:

కందుల గోవిందం

జనరల్ బుక్ డిపో, రాజమండ్రి.

1945

వెల రు. 0-8-0

ఉద్దేశ్యం—

నిర్మలం నిర్వ్యాంచిత ప్రేమకూ, కామోద్రేకంలో కల్గిన ప్రేమకూ హస్తిమశకాంతరం తేడాయుంది—

కథానాయిక ప్రభాదేవిని, కుమార్‌బాబు మనస్ఫూర్తిగా ప్రేమించాడు- ప్రణయరాజ్యథలో స్వేచ్ఛావిహారం కోసం బంధుమిత్రులకు దూరమై పరారి అయ్యాడు—

కాని; అది ప్రేమప్రేరేపణా లేక కామ ప్రేరేపణా అన్న సమస్య ఇందులో పరిష్కారమయింది—

కాని; ప్రభాదేవి కుమార్‌బాబు కష్టసుఖాలను ఎలా ఎదుర్కొన్నారో, రోజా అనే యువతి ఎలా వారిని రక్షించిందో ఇక చదవండి—

ఇట్లు,

ర చ యి త

శ్రీనివాసా ప్రెస్, రాజమండ్రి. అక్టోబరు 1945—1000

౧

"కుమార్? ప్రపంచంలోని ప్రేమపిచ్చికి కారణం? ప్రేమంటే"

"ప్రేమంటే ప్రేమే! నువ్విలా నావళ్లో కూర్చోవడం ప్రేమ ప్రేరేపణే! కామంలోనే ప్రేమ— ప్రేమలోనే కామమూ ఇమిడియుంటాయి— ప్రేమ- కామం అనేవి మనహృదయాలలో కొంతకాలందాగొంటాయి- అంటే 15 సంవత్సరాల ప్రాయందాకా అజ్ఞాతవాసం చేస్తూ యుంటాయి- ప్రభా! ప్రేమంటే నిర్వచించలేము- ప్రేమ అనేది గుడ్డిది- అటువంటిది, ఇద్దరు నవయౌవ్వనంలో యున్న స్త్రీపురుషులు కలుసుకొన్నపుడు ఆ ప్రేమ ప్రవహించి పొంగుతుంది- ప్రేమను అర్థంజేసుకోవడం మనతరంగాదు ప్రభా!—"

"అంటే- అందరూ ప్రేమసిపలవరిస్తే మనంకూడాఅంతేనా?—"

"అంతే! ప్రేమనుగూర్చి అర్థంచేసుకోవాలంటే ఇలాంటి జీవితాలు ఎన్నిగడచినా చాలవు—"

"అయితే ప్రేమనుపట్టుకొని ప్రాకులాడటం దేనికి?—" "ప్రేమ అనే ఆటబొమ్మతో హృదయాన్ని అర్థంచేసుగోవడాన్కి- ప్రేమించడాన్కి- పెళ్లిచేసికొని సంసారకష్టసుఖాలలో ఆనందసోపానాల్ని అందుకోడానికి- జీవితం తరించడానికి—" "అంతేనంటావా?—"

"అంతే ప్రభా! ప్రేమకిఅర్థంలేదు – ప్రేమ స్త్రీపురుషుల హృదయాలలోనే పుడుతుంది-ఆహృదయాలకే అంకితమవుతుంది"—"అయితే పుట్టించిన భగవంతుడికే తెలియదంటావా?"—"తెలియదు- ఈ మధ్యనే మన్మథుడు ప్రేమనుగూర్చి (రీసర్చి) చేస్తున్నాడట-పాపం! ఆ కంతుడి శ్రమఫలిస్తుందో లేదో!"—"కుమార్? ప్రేమనుగూర్చి ఎన్నో గ్రంథాలు వెలువడ్డాయిగదూ?"—"అవును- అవన్నీ ప్రేమనుపుట్టించే

పద్ధతులే అందులో లిఖింపబడియుంటుంది- అంతేగాని ప్రేమను నిర్వ చించలేదుగా"—"ఈప్రేమలోకం ఏమిటంటావ్?"—

"అంతఆశ్చర్యం దేనికి? నువ్వూనేనూ ప్రేమించుకొన్నాం - పెళ్లి చేసుకొంటాం—"

"నిజంగానాకుమార్? నీకామాత్రం ధైర్యంకూడాయుందా?—

"ఏనాడైతే నిన్ను ప్రేమించి నాహృదయంలో చిత్రించుకొన్నా నో ఆనాడేనాకు ధైర్యంకల్గింది"—"నువ్విలా చేయూతనిస్తే ఇంకేం కావాలి- అయినా ఈపాడుసంఘం ఊరుకోదుగా!"—

"సంఘంఅనేది ఏమయినా సంస్థలనుకొన్నావా? మనచవటపెద్ద లే ఈసంఘంలోపెద్దలు- వాళ్ళే సంఘంలో నియమాలుపెట్టేది- ఎంత టి ఘోరకృత్యాలుచేసినా వాగేచేస్తారు- అంతేగాని సంఘంకోసం ఎం దుకుభయం?"—

"కుమార్! ప్రేమికులమీద సంఘాలు ఎన్నికూతలుకూస్తున్నా యో చూస్తూనేయున్నాంగా!"—" పిచ్చిదానా! సంఘంమనలను బహిష్కరిస్తే సంఘాన్నే మనం బహిష్కరిద్దాము— వాటికన్నింటికీ లెక్కచేయకూడదు. ప్రేమోపాసలకు సంఘంతోపనిలేదు"— "అంతే నంటావా?"—

"ఇంకా సందేహం దేనికి? మనలనేమైనా ఆవెధవసంఘం పోషిం చాలా? ఆతాహతులేనప్పుడుగదా భయపడేది"—

"అదీనిజమే కుమార్ బాబూ! ఆఁ! అలాచూడు- ఆలతలు ఎలాపెనవైచుకొని జీవిస్తున్నాయో!"— "అవునుసుమా! వాటికీ ఎంతో ప్రేమానురాగాలున్నాయి- ఒకర్నిఒకరు విడచియుండలేక అలాపెనవేసుకున్నాయి"—"నీకేమైనా మతిపోయిందా? వాటికి ప్రేమే మిటి?"—

"ప్రభా! అవిమాత్రం ప్రేమనుపొందగూడదా! అవీప్రాణులే వాటికీ ప్రేమకావాలి, ఒక్కటేమాట! ప్రకృతిలో ప్రేమశబ్దంలేకుండా ఏవీజీవించవనుకో"— "అలాగాకుమార్! ప్రకృతిసహజము చాలఅందంగా యుంటుందనుకొంటాను. ప్రపంచంలో ప్రకృతిఅందాన్ని (నేచరల్ బ్యూటీ) అనుభవించినవారు యుంటారంటావా!"— "లేకేమి మనవంటి తెగించినప్రేమికులు కొద్దిమందియుంటారు"— "మనకి :ఆభాగ్యంకూడా యుందంటావా!"— "ఉందిప్రభా, త్వ - ర - లో - నే-'

'అంటే! '— "అంటేత్వరలోనే -ఆఅందాన్నిగూడా అనుభవిద్దాము"—

"ఏవిధంగా కుమార్ బాబూ!" — పెళ్లిచేసుకొని" —

"అది సాధ్యమవుతుందా!" — "ఎందుకుసాధ్యంకాదు!"—

"ఎలాగకుమార్? - "ఇంకెలాగ-పలాయనమంత్రం జపిద్దాము

"నిజంగానా!- "ఎన్నడైనా అబద్ధంచెప్పానా! ప్రభా. ఏవ్యక్తికైనా స్వతంత్రంయుండాలి- అలాంటిస్వాతంత్ర వాతావరణ లోని స్వేచ్ఛను అనుభవిద్దాము- చల్లటి తరుచ్ఛాయల తియ్యటి ఫలాలను ఆరగిద్దాము ముక్కూముక్కూ రెక్కారెక్కా కీలించి ప్రణయగీతాలు పాడుకొందాము విశ్వవిహారంచేద్దాము- ప్రణయక్రీడలలో స్వేచ్ఛాజీవితంగడుపుదాము" "అయితే ఈనిర్బంధన జీవితాన్కిముక్తి" కలిగేరోజులు వచ్చాయన్నమాట "త్వరలోనేవస్తోంది ప్రభా.

"అయితే ఈబంధువర్గానికి దూరంకావలశిందేనా!

"అబ్బా ఇంతపిరికిగుండె అయితేఎలాచెప్పు! మనిద్దరి వివాహాన్కి పెద్దలెవ్వరూ అంగీకరించరు నీకుప్రియుడెక్కువో- కన్నతలిదండ్రులెక్కువో ఆలోచించుకో. "ఇంతసమస్యని పరిష్కారం చేసుకోమ-టే ఎలాచెప్పు? . . . నువ్వాన్నదీనిజమే, . . . కుమార్ ఇందులో మన తప్పేమీలేదు. "ఆలశ్యం అమృతం విషం.అన్నారుపెద్దలు నేనెప్పుడు

"ఊఁఅంటే అప్పుడు వచ్చేయాలి. "అలాగేకుమార్. ఇంతకీ మనిద్దరి ప్రేమకీ కారణం? మళ్ళీ మొదటికివచ్చావు. ప్రేమకి అర్థంలేదని ఇంతకుముందేగా చెప్పింది. పోనీ, మనిద్దరిస్నేహానికి ఈగోదావరేకారణంఅనుకో ఆనాడునేను షికారుకనిరావడము, నిన్నుచూడటము, నువ్వు బిందెచప్పుడుచేస్తూ నీరుముంచుతూ నావైపు క్రీగంటచూడటము ఇవేగాకారణాలు? అంతమాత్రంచేతనే నాప్రేమవలలోచిక్కిపోయావా అంతమాత్రంచేతనే నీప్రేమపంజరంలో చిక్కానుఅనుకొన్నావా? వారం రోజులు నిన్ను పూర్తిగా(స్టడీ) చేసాను. అవునుకుమార్, (స్టడీ) చేసింది నన్నుకాదు నాబిందెను ఆబిందనేగా చూస్తూయుండేవాడిని . . .

"పిచ్చిదానా అదొక్కటేకాదు నీనడుమువంకలోని బిందెను. నీకనుబొమ్మలమధ్య ప్రకాశిస్తున్న కుంకుమచందమామమీదా.

ఇంకాదేనిమీద ? నీతెల్లటిరవికలో నల్లటిబాడీ లోంచి మిసమిసలాడుతూ తొంగిచూసేచన్నులమీదా—?

'ఛా! అవేంమాటలు కుమార్ బాబూ?—

'ఏం? ఇంకదేనిమీదా అని సాగదీసుకొంటూ ఎందుకు అడిగావ్'?—

'అయితే అదినాతప్పేలే!' అంటూ ప్రభాదేవి ప్రియుడు కుమార్ బాబు కౌగిటలోచేరింది— కుమార్ పాలబుగ్గల క్షీరాన్ని త్రావి ఒకసారిచుంబించాడు——

అప్పటికే చిన్నచిన్న మబ్బులుకూడి ఆకాశాన్నంతా కప్పివేసింది. కారు చీకట్లువ్యాపిస్తున్నాయి. ఆకాశమంతా కారుమబ్బులు అలుముకొన్నాయి- రొజగాలిబయలుదేరింది- మెల్లగాచినుకులుగూడా పడటం ప్రారంభించినాయ్.—

'— —ప్రీతుకువెన్నెలరేయి- యౌవ్వనమధువిదిగోనోయి——' అంటూ కుమార్ ప్రభబుగ్గలమీద చిటికెలు వేసాడు—'

'అబ్బ! ఎంత ఆనందాన్ని ప్రసాదిస్తున్నావ్! కుమార్ - చిను కులుపడుతున్నాయి- మరినేవెళ్లి వస్తాను-' అంటూలేచింది ప్రభాదేవి-

'అప్పుడే వెళ్తావా?- అన్నాడుమెల్లగా కుమార్ బాబు-'

ఆహా! ఆసమయానికే ఆవానచినుకులు వచ్చాలా చెప్పండి?

'కుమార్! ఇప్పటికి వేడినిట్టూర్పులతో ఉడుకెత్తి పోయిన హృదయంమీద చల్లని నవ్వులపన్నీరు చిలకరించావ్— శలవ్-'' అంటూ ప్రభాదేవి అడుగులుమందంగావేస్తూ— ఇంటిముఖంపట్టింది—

ప్రభకంటికి అగుపడువరకు చూస్తూ నిలబడిపోయాడుకుమార్ ప్రేమలోయుండే ఆనందాన్ని వర్ణనాతీతమని చెప్పుటకు వారిద్దరే సాక్షులు.—

౨

ప్రేమను జయించలేము- ప్రేమలేనిదే ఏపనీజరుగదు—

మధుసూదనరావుగారు రాజమహేంద్రవరంలోపేరు వడసిన ప్లీడరు- కష్టార్జితంగా సంపాదించినధనంతో ఇన్నీసుపేటలో ఓపెద్దభవనాన్ని గోదావరికి సమీపంబులో కట్టించారు ఆయనపెద్దధనవంతుడు

మోహన్- ప్రభాదేవివారి సంతతిలో మిగిలినవారు- వారిసంతతిలో వీరిద్దరే మిగలడంవల్ల ఎంతోగారాబంగా పెరిగారు- లక్ష్మమ్మ మధుసూధనరావుగారి ధర్మపత్ని నిరంతరపతిసేవా పరాయణురాలు ప్రభంటేప్రాణాలు అర్పిస్తుంది- కొడుకుమీద తండ్రికెంతో ప్రేమ- ఇలావారిద్దరూ పెరిగి పెద్దవారయ్యారు-

పాపము, ప్రభాదేవి అజ్ఞానస్థితిలో యుండగా మేనరికం అనే నెపంమీద వివాహంజరిగింది- అచిరకాలంలోనే మధుసూదనరావుగారి అల్లుడు కలరాజాడ్యానికి ఆహుతి అయ్యాడు-

ఇప్పుడు ప్రభాదేవి పతిని గోల్పోయిన అభాగ్యభగ్నజీవి- ప్రభకు వివాహమయినట్లు, భర్తగతించినట్లు తెలియదు— బంధువు లంతా చెప్పుకోవడంవల్లనే తాను వితంతువని తెలుసుకొంది.

భగ్నహృదయాన్ని పదిలపరచుటంటే సులభమా?

కాని, నిరాటంకంగా స్కూలుఫైనలు వరకు ప్రభామోహనలు కలసిచదివి ఉత్తీర్ణులైనారు. అప్పటికే లోకం కోడైకూసింది. ఓపికతో నిందలు భరిస్తూచేయునది లేక ప్రభని స్కూలుఫైనలువరకు చదివించారు. ఇంక సంఘాపవాదులను భరింపలేక, లక్ష్మమ్మపట్టుదల మీద ప్రభ చదువు ఆపుచేసారు.

మోహన్ బి. ఏ. ప్యాసయి, మద్రాసుగిండీ ఇంజనీరింగ్ కళాశాలలో బి. ఇ. చదువుతున్నాడు-

కాలగర్భంలో ప్రభజీవితచక్రంకొన్నాళ్ళు దొర్లిపోయింది- ఎన్నాళ్లని యౌవ్వనవాంఛని నిర్బంధించికాలంగడువుతుంది?భర్తమోమైనా ఎరుగని ప్రభజీవితం, వితంతువనే పాచిమాటలతో వాంఛలను దూరంచేసుకొని కాలంగడపాలా? అది సాధ్యమేనాస్త్రీకి?-,

మోహన్ కవికుమారుడు- సంఘ దురాచారాలను మాన్పి, స్త్రీ సేవాలోలుడు కావాలని ఆతనిపట్టుదల- ఆతనికవిత్వ ప్రతిభ ద్వారా సంఘదురాచారాలను, స్త్రీలకష్టాలను వేర్కొన్నాడు- తన చెల్లెలు వితంతువని తెలుసుకొన్న తక్షణమే ఆమెజీవితాన్కి బాటలు వెదుకు తున్నాడు.

సంఘంలో ప్రభది నిర్బంధన జీవితము- ఎన్నాళ్ళీ ప్రవాసము? ప్రభ చదువుకొనే రోజుల్లో "మల్లీపెళ్ళి" సినీమావచ్చింది- సినీమాకు వెళ్తామని కోరగానే ఇద్దర్నీ మధుసూదనరావుగారు నిషేధించాడు వెళ్ళడానికి ఎందుకోమరి ఆనిషేధాలు ? ?

లక్ష్మణరావుగారుకూడా రాజమహేంద్రివరంలో పేరుపొందిన డాక్టరు- కుమారిబాబు జననంలో లక్ష్మణరావుగారిభార్య గతించింది.

ఆనాటినుంచి పునర్వివాహం చేసుకోలేదు- అలా తన ఏకైక కుమార్‌తోను కాలక్షేపం చేస్తూ జీవితం సాగిస్తున్నారు.

కుమార్ కాకినాడలో కొంతకాలము మేనమామవద్దయుండి చదివి బి. ఎ. ప్యాసయి, తండ్రికోర్కెమీదే మద్రాసు గిండీ ఇంజనీరింగ్ కళాశాలలో బి. ఇ. చదువుతున్నాడు.

మదరాసులోనే కుమార్ మోహన్‌లకు పరిచయం కలిగింది. రానురాను వారి పరిచయం గాఢస్నేహంగా మారిరిది. ప్రియస్నేహితులయ్యారు. ...శరీరాలు వేరుకాని మనస్సులు వకటే?

ఇద్దరూ చదువుపూర్తిచేసి రాజమండ్రిచేరారు- మోహన్ తన మిత్రుడ్ని ఎల్లప్పుడూ ఇంటికి రమ్మని ఆహ్వానిస్తూ యుండేవాడు- ప్రభని ప్రధమంలోనేచూసి మోహించాడు. కొన్నాళ్ళు ప్రభనివేటాడి ప్రేమించాడు- ప్రభకూడా కుమార్ చలవచూపులకుముగ్ధురాలైపోయింది- వారిద్దరిమధ్యా నిర్మలనిర్వాంచితప్రేమ పొక్కింది-

ఇంతకీ ప్రభాదేవి వితంతువని కుమార్ కెలా తెలుస్తుంది??

వితంతువైనేమాత్రం ఆమె స్త్రీకాదా??

మానవ్వన వితంతుస్త్రీలకుమాత్రం వినోదాలు— విలాసాలు అక్కర్లేదా! వితంతుస్త్రీల జీవితాలు ఇలాకాలి బుగ్గికావలశినదేనా! గుండుచెక్కించి, దిబ్బరొట్లు తినిపించి, ఉపవాసాలు చేయించినంత మాత్రాన వాంఛలు నశిస్తాయా!

కుమార్‌కి ప్రభ వితంతువని తెలిస్తే ప్రేమించేవాడా?

మొత్తానికి ఆమె అతనిని ప్రేమించింది. అతడు ఆమెను ప్రేమించాడు—

వారికోర్కెలు నెరవేరితే ధన్యులేగదూ?

రాజమహేంద్రినగరంలో పెద్దలేమిటి, చిన్నలేమిటి, చాలమంది సంగీతమంటే చెవికోసుకొంటారు- ఆ కారణంచేత హనుమాన్ రామా టాకీసులవద్ద సాయంత్రం ఆరుగంటలయ్యేసరికి రికార్డులు వినడానికై చేర్తారు జనం— ఆఅలవాటే మ॥ మోహన్ కుమారులకు కూడా అలవడింది—

'హల్లో కుమార్! గుడ్ ఈవినింగ్'' అన్నాడు అప్పుడే వచ్చిన మోహన్—

'వెరివెరీ హార్టిలీ కాంగ్రాట్యులేషన్సు'' అంటూ కరస్పర్శ చేసాడు కుమార్—

ఆరోజుననే వారిద్దరూ ప్రథమ తరగతిలో ఉత్తీర్ణులైనట్లు తెలిసింది.

'కుమార్ బాబూ! నీభవిష్యాచను ఏం ఆలోచించావ్? అనిప్రశ్న వేశాడు మోహన్—

"ఆయ్‌మునీబత్ అయీ దేఖో మునాఫిర్ బాగ్ చలో!" అనే రికార్డు కూర్చొన్న జనసమూహాన్ని "ఊహాప్రపంచంలో" ఊగిస లాడిస్తోంది—

"నువ్వేంచేస్తావ్ మోహన్?'' అంటూ కుమార్ నవ్వుతూ ప్రశ్నించాడు—

"ఉద్యోగాన్కి 'ట్రియిల్స్' వేస్తున్నా'' అన్నాడు మోహన్;

"బాగుందోయ్! గాని, నాకాఉద్యోగాపేక్షలేదు- రంగూన్ పోవాలనియుంది.

"సరిపోయింది- ఎక్కడరంగూన్- ఎక్కడ రాజమండ్రి! మనకి ఉద్యోగాలు ఇచ్చేవారే లేకనా అక్కడకు పోవడం?—' అది కాదు

మోహన్! పరదేశాలు తిరగాలని క్రొత్తవిద్యలు నేర్చుకోవాలని యుంది. ఏమంటావ్?.

'అలాఅయితే సంతోషమే— విద్యకు అంతంఅనేది యుంటేగా! ఓపికయుంటే అలాచెయ్యవచ్చును కుమార్' అంటూ కుమార్ ఉద్దేశ్యాలతో ఏకీభవించాడు మోహన్—

"మనసులోనిమాట ములిపించకుమా' అంటూ కుమార్ హృదయవిపంచకిలనుంచి ఘోషించింది స్ఫూర్తిలో కుమార్ బాబు మోములోని విషాదచంచలరేఖలు ఆవరించినాయ్.

"కుమార్; ప్యాసయ్యావునే సంతోషచిహ్నాలేవీ అగుపించడం లేదేం? ఎన్నడూలేని విషాధం ఇవాళ నీలో గోచరిస్తున్నట్లుందినాకు- అంటూ అనుమానంగా మోహన్ స్నేహితుణ్ణి అడిగాడు—

"అవునోయ్ మోహన్! నేనొకమిత్రద్రోహిని అయ్యాను—"

"అంటే?—"

'మిత్రిద్రోహిఅంటే తెలీదూ? మిత్రుణ్ణి మోసగించానన్నమాట—"

"ఏమిత్రుణ్ణి? ఏవిధంగా?—' నిన్నే మోహన్' అన్నాడు కష్టముగా కుమార్.

ఏవిధంగా కుమార్? చెప్పవూ? ఎంతటి ఆపదైనా నేనేమీ అనుకోనులే! నన్ను నమ్ము కుమార్; చెప్పవూ? అంటూ దీనంగా కుమార్ బాబుని బ్రతిమాలాడు మోహన్—

"మోహన్; నీ—చె—ల్లె—ల్ని—"

"ప్రేమించావా? అవును పెళ్ళిచేసుకొంటానని గూడా వాగ్దానమిచ్చాను—"

"పరిభవప్పుకొందా?"

'ఆఁ—!'

అయితే మంచిదేగా- కుమార్ బాబూ! ఇన్నాళ్లూ నాప్రభ హృదయశాంతికోసం తంటాలుపడుతోంటే, అది నేకష్టపడకుండా నెరవేరిందంటే నాకేంగావాలిచెప్పు- అన్నాడు నవ్వుతూ మోహన్–

మోహన్ అలా జవాబిచ్చాడని విన్నతోడనే కుమార్ ఆశ్చర్యానికి కారణం ఏముంటుంది?

“అయితే మిత్రద్రోహివి ఎలా అయ్యావ్?” అన్నాడు వీపు తట్టుతూ—

‘ఇది మిత్రద్రోహంకదూ?’’ ఇందెంతమాత్రం దోషంలేదు బాబూ? ఇన్నాళ్ళూ నాప్రభజీవితంలో జ్యోతులు వెలిగింపచేయాలనే నామనస్సు వేధనపడింది- ఆ బాధ్యత నువ్వే తీర్చి నాకెంతో సహాయపడ్డావ్— నువ్వు నిజంగా ధన్యజీవి కుమార్? అంటూ తనఆనందాన్ని వెడలబుచ్చాడు మోహన్—’’ సహాయం ఏముందోయ్?

“సహాయం కాదుమరీ; వితంతువుని ప్రేమించి పెళ్ళిచేసుకోంటున్నావంటే నువ్వు త్యాగమూర్తివికదూ? వితంతు వివాహాలుఅంటు క్రియశూన్యులైన వారిలో నీపేరు ప్రాకుతుందంటే నువ్వెంతటి త్యాగమూర్తివో ఆలోచించు వీరేశలింగంగారే .. బ్రతికియుంటే నిన్ను ఎంతో కొనియాడుతూ ఊరేగించరూ—అంటూ మోహన్ తన ఆనందాన్ని తెల్పుతోంటే కుమారుబాబు హృదయంలో రైళ్లు, విమానాలూ పరుగులిడడం మొదలుపెట్టాయి— హృదయం వేయి వ్రక్కలైనట్లయింది—

“వితంతువు; ఎవరు వితంతువు?—’ అంటూ ఆశ్చర్యంగా అడిగాడు కుమారు—

ప్రభ అజ్ఞానదశలో వివాహం జర్గడం- అచిరకాలములోనే ప్రభా పతినిగోల్పోవడము— ’’ అంటూ క్లుప్తంగాజర్గిన విషయాలు చెప్పాడు—

"వితంతువుని ప్రేమించానా? పెళ్ళికూడా చేసుకోంటానా!" పైమాటలే కుమారు హృదయంలో ప్రతిధ్వనించాయి— కుమారు మోహన్‌వద్ద శలవుతీసుకొని ప్రభని కలుసుకోవడానికై బయలు దేరాడు—

"ప్రభవితంతువా? ప్రభని ప్రేమించానా? వితంతువని ఆమె ముఖంలో కనబడటంలేదే? నేచేసిన ప్రమాణంతప్పితే? ఆమెబ్రతుకేంగావాలి? నమ్మించి ద్రోహంచెయ్యగలనా? అలాఎన్నటికీచేయను-చేయలేను. ప్రభనిమాత్రంవిడువను- వితంతువయితేమాత్రం ఆమె సౌఖ్యాన్ని రుచిచూడలేదుగా, నాప్రభనిప్రేమించాను—అంతే—— అనుకొంటూ వీరికిగుండెను పదిలపరుచుకొంటూ గోదావరిగట్టుచేరి ప్రభరాకకై నిరీక్షిస్తున్నాడు——"

'ఇదేంకాలమో? వెధవముండలపెళ్ళిళ్లు—వర్ణాంతర వివాహాలు- ఎన్ని పనులు జర్గాలో అన్ని జరుగుతున్నాయి- దేశంలో ఇంతపాపం పండబట్టే ఈయుద్ధం. ఈకరువులు ఇలాఉన్నాయి-అంటూబోడిముండ నర్సమ్మ నోరు నొక్కుకొంటూ అంది.

'చూశారూ! మా ఇంటిప్రక్కని ప్లీడరుగారమ్మాయి, చిన్నపుడే వెధవముండయితే, టింగ్ రంగామని ఎలాతిర్గుతుందనుకొన్నారూ? పై గాశుభ్రమైన బట్టలు కట్టుకొంటూ బొట్టూ గిట్టూకూడా పెడుతుంది—ఇంతకీచెప్పేవాళ్ళు లేకపోతేసరి——! అంటూ మధుసూధన రావుగారి ఇంటి ప్రక్కనయున్న వెంకమ్మఅంది——'

"ప్రభాదేవి అడుగులుమందంగా వేస్తూతుమ్మెదలా మెట్లు దిగుతూ రేవులోకి అప్పుడేవస్తోంది——"

"ఏమండోయ్! ప్రభవస్తోంది—కొంచెంమెల్లగా మాట్లాడండి—

అంటూ మిగతావారినందర్నీ హెచ్చరించింది. నర్సమ్మ—

"ఏం? నాకేంభయం అనుకొన్నారా? వెధవముండకి ఆబొట్లూ కట్లూ ఎందుకు చెప్పండి? తలగొరిగించుకొని ఇంట్లోపడిఏడ్వక, ఇదేం

రోగం చెప్పండి?—"అంటూ పురాకృతంగా గోడతగాదావల్ల వచ్చి నకసినంతా వెళ్లగ్రక్కిందీ సమయంలో వెంకమ్మ—

ప్రభాదేవిహృదయంలో వెంకమ్మమాటలుశూలాల్లా గ్రుచ్చుకొన్నాయ్- అమెసుకుమార హృదయంవెంకమ్మకఠిన వాక్కులచే గాయపడింది. చిన్నబుచ్చుకొన్న మొహంతో చేయునది లేక రేవులో దిగింది- కళ్లవెంబడి టప్-టప్-మని అనుకోకుండా అశ్రుబిందువులు రేవులో రాలాయి-రేవులో చేరిన అమ్మలక్కల నోటనుండి వెలువడే అపనిందలవాక్కులు వింటోనే పరధ్యానంగా దిక్కులు చూస్తూ మెట్లెక్కింది- పరాకులో పైమెట్టుమీద కాలువేసాననే భ్రమమీద నడువగానే పైమెట్టు పాదానికి తగిలి కాలుమడతపడింది.

వెన్వెంటనే పైనున్న నీళ్ళబిందె జారిక్రిందబడి మెట్లవెంబడి గోదావరిలోకి దొర్లింది- ప్రభ మెట్లమీద బాధపడుతూ కూలబడిపోయింది దిక్కులుచూస్తూ—"

రేవులోని జనమంతా ఈసంఘటన తిలకిస్తూ చచ్చుదద్దమ్మలా నిలబడ్డారు. అనతి దూరంలోనే కూర్చొన్న కుమార్ ఈసంఘటన కళ్లారా చూశాడు- మనసుయుండబట్టలేక వెంటనే రేవువద్దకు పరుగెత్తుకొని వెళ్ళాడు- ప్రభాదేవిలేవాలని ప్రయత్నించింది- కానిలేవలేక పోయింది—"

'ప్రభా ప్రభా,"- అంటూమెట్లుదిగి వెళ్లాడు కుమార్‌బాబు—

'ప్రభా, అంతపరాకెందుకూ?- అంటూ చేతులుపట్టుకొని లేవదీసాడు- ఇలాజబ్బలు పట్టుకొని లేవదీయడం నర్సమ్మ, వెంకమ్మ, తదితరులంతా కళ్లారాచూసారు—"

'అయ్యో; అయ్యో; ఎంతపని—"అంటూ ఆశ్చర్యపోయారు- కుమార్ వారిచేష్టలన్నీ తిలకించాడు విషపుచూపులుచూస్తూ రేవులోని జనమంతా వెళ్ళిపోయారు"

'ప్రభా''—"కుమార్''—"ప్రభా, జరిగిందానికి నువ్వేంచేస్తావులే? రా;'' అంటూ బిందెను గోదావరి లోంచి తీసాడు—

రా; ప్రభా''- అంటూ పక్కనున్న రాతి మీద మెల్లగా కూర్చోపెట్టాడు—

"కుమార్, వారంతాయుంటోంటే అలాచొరవచేసావేం?- అంది ప్రభా—

"అవును. చూసినవారంతా నిలబడ్డారేగాని లేవనెత్తారా? నామనస్సుకూడా వారిదంతకి తిన మనస్సు అనుకొన్నావా? నాప్రియురాలేకాదు ఎవరైనాసరే ఇటువంటిఆపదకులోనైనప్పుడు వారికి భయపడి ఊరుకొంటానా ప్రభా?'- అంటూ మరింతదగ్గరఅకు చేరాడు కుమార్,

"కుమార్ బాబూ, వారందరి అపనిందల వాక్యాలను విన్న తరువాతకూడా ఇంకా నన్ను ప్రేమిస్తున్నావా?— అంది ప్రభా భయంతో-

"ఇప్పుడేకాదు ఎంతటి ఆపదలు తటస్థించినా ప్రేమిస్తాను- నువ్వునాహృదయేశ్వరివి. ప్రభా,— 'నీప్రతిబింబము నాహృదయ దేవాలయంలో ప్రతిష్టింపబడింది—ప్రభా,—'అంటూ నల్లనితాచు పాములాయున్న ప్రభనల్లటి జడను స్పృశించాడు—

'కుమార్, నేను వితంతువని తెల్సుకొనికూడా— 'అంటూ చెప్పిందిప్రభ- కుమారుకి తాను వింతువని రేవులోని వారివల్ల తెలిసిందని అనుకొనింది.

'అబ్బా, ఎందుకీపరీక్ష? ఆసంగతినాకింతకుముందే తెల్సింది''-

"ఇంతకు ముందే తెల్సునాకుమారు?,— 'తెలుసును ప్రభా, నాకంతా తెలుసును—మీఅన్నయ్య—, ఆc, మనిద్దరిసంగతీ అన్నయ్యకుగూడా తెల్సునాకుమారు?—

"తెల్సును నేనేమనసు యుండబట్టలేక చెప్పాను- నీ నిజచరిత్రంతా చెప్పానుఅన్నయ్యా- ఇంతకీనీది నిశ్చలప్రేమని చేరదీసాను- అంతే". అంటూ మోహన్‌కు తనకీ జరిగినఘట్టమంతా చెప్పాడు కుమార్ బాబు-

కుమార్, అంతకంతకూ రహస్యం బట్టబయలు అవుతోంది- రేవులోజరిగిననాటకమంతా తిలకించేయుంటావ్, త్వరలోనే —

ఏం మనకా భయం? మనకి అనుకూలమైన కాలం వచ్చేదాకా ధైర్యంతో యుండాలి. త్వరలోనే మనపని నెరవేరుద్దాము. మరచాను చెప్పడం రాత్రిఓసారి అన్నయ్యనుకల్సుకోమను- అంటూ హెచ్చరించాడు-

కుమార్, అన్నయ్య మనిద్దరివివాహాన్ని అంగీకరిస్తూన్నాడంటే నాకెంతో ఆనందాశ్చర్యాలు కల్గుతున్నాయ్- ఇంతకీ ఏంజరుగనున్నదో!- రేవులోగొడవ బయటపడితే పడనీలే, వాటికన్నింటికీ లెక్కచేయకు కాని, జగ్గినసంగతంతా అన్నయ్యతో రహస్యంగా చెప్పూ- రాత్రిరమ్మను అంటూ ధైర్యవాక్కులచే ప్రభనిఊరడించాడు-

చీకటిపడిందని ప్రభాదేవి ఇంటికివెళ్ళిపోయింది- ముందు రంగూన్‌ప్రయాణం ఎలాసాగించాలో ఆలోచించుకొంటూ కుమార్ బాబు ఇంటిముఖం పట్టాడు.

ప్రేమికుల ప్రణయనాటకంలో మన్మధుడిది విలన్‌పాత్ర- తన బాణశరంపరలచే స్త్రీపురుషులను రేకెత్తిస్తాడు- ప్రేమప్రేమంటో పూలబాణాలు విసురుతాడు- అవమానిస్తాడు- నానా అగచాట్లుపెడతాడు-

అబ్బ, ప్రేమికుల ప్రణయనాటకంలో ఎన్ని చిక్కులున్నాయో చూడండి ఏమిటోమరి ఈఆటపాటలు మన్మధుడికి ? ? ?

౪

నాన్నా, ఇంకామీరు భోంచేయలేదా?- అంటూ వచ్చినతోడనే అడిగాడుతండ్రిని-

లేదుబాబూ, నీకోసమే కాసుకొని కూర్చొన్నా- అంటూ లక్ష్మణరావుగారు పలికారు-

అయ్యో! నాకోసం ఎందుకుకూర్చొన్నారు? రండి త్వరగా తిందాం, అంటూ భోజనానికి సంసిద్ధుడైనాడు కుమార్‌బాబు-

ఆతండ్రీకుమార్‌లిద్దరూ హోటలునుంచి వచ్చిన భోజనాన్ని ఆరగించారు- తగిససమయముకొఱకు కాచుకొనికూర్చొన్న కుమార్ తనరంగూన్ ప్రయాణ 'ప్రయత్నాన్ని తండ్రికి తెలియచేయాలని వారిభోజనాలసమయంలో తెలియపరిచాడు-

నాన్నా,. నేనుఅక్కడ ఉద్యోగంచేస్తూ క్రొత్తవిషయాలు నేర్చుకోవాలనియుంది- రేపోఎల్లుండో ప్రయాణంఅవుతున్నా,- అంటూ తన కోర్కెను తండ్రికి తెలియజేసాడు కుమార్-

ఒక్కడే అల్లారుముద్దుగా పెరిగాడుగాబట్టి, కుమార్ ఉద్దేశ్యాలకి ఎదురుచెప్పలేకపోయారు లక్ష్మణరావుగారు-

భోజనాలు పూర్తిచేసారు-మెయిన్‌హాలులోకివచ్చారు ఇద్దరూ,

"డాక్టరుగారూ! త్వరగా మాఇంటికి రావాలి- వెంటనే రాకపోతే మాపిల్ల మాకు దక్కదండీ! బాబుగారూ—" అంటూ ఓముదుసలి వేడింది—

"వెంటనే డాక్టరుగారు ఆలస్యంచేయకుండా మందులసంచీ మొదలగు కావలసిన వస్తువులన్నీ తీసుకొని ముదుసలి వెంటనేవెళ్లారు.

తండ్రిని అలా ఫ్లత్రపించి కుమార్‌బాబు, ప్లీడరు మధుసూదన రావుగారింటికి బయలుదేరి వెళ్ళాడు- గోదావరిగట్టువెంబడి నడుస్తూ,

పిల్ల కెరటాలమీదనుంచి వచ్చే శీతలవాయువుల్ని పొందుతూ, ఆనందిస్తూ, భవిష్యత్ జీవితాన్ని చర్చించుకొంటూ ఇన్నీసుపేట చేరాడు-

"మోహన్- మోహన్!" అంటూ ఇంటిముందునుంచి కేక వేసాడు— అప్పుడే జయాంటీసులో మొదటిఆట అయినట్లుంది—

'ఎవరువారు?' అంటూ ప్రభాదేవి తలుపుతీసింది. "— — —" కుమార్ మాట్లాడలేదు— "మీ—రా?" అంటూ ఆశ్చర్యపోయింది ప్రభ —"

"రండి! అన్నయ్యగారు ఉన్నారు' అంటూ కుమార్ చేయి పట్టుకొని లోపలికితీసుకొని వెళ్ళింది—

'హఠాత్తుగా వచ్చావేం కుమారు? రా! ఇలాకూర్చో' అంటూ ఆహ్వానించాడు మోహన్.

"ఏమీ తోచక వచ్చాను. అంటూ దగ్గరున్న కుర్చీలో కూర్చొన్నాడు బాబు—

ఎన్నడూ హఠాత్తుగారాని కుమారు, ఇలావచ్చేడేం చెప్మా అనుకొంటూ కుమారుమోము తిలకిస్తూ ఆలోచిస్తూ నిలబడింది ప్రభాదేవి —

'కూర్చోకూడదూ?' అని చిరునగవుతో కుమారు అనేసరికి కూర్చొంది.

"నన్ను రమ్మన్నావుటగా?' అంటూ ప్రశ్నించాడు మోహన్.

'అవునోయ్! ప్రభ చెప్పిందా?' అంటూ ప్రభకేసి చూసాడు— ప్రభాదేవి పెదవులమీద చిరునవ్వులు చిలికిందా సమయంలో—

'మీరేచెప్పమన్నారుగా?' అంది నవ్వుతూ—'

'అవును. అంతాచెప్పావా?' అంటూ తిరిగి ప్రశ్నించాడు కుమారుబాబు.

"చెప్పింది కుమారు ఆవిషయంగురించే రావాలనుకొంటూంటే నీవే వచ్చావు. ఏంచేద్దాం అంటావ్? అన్నాడు మోహన్,

'ప్రభా! నాన్నగారూ అంతా పడుకొన్నారా? అంతా గాఢనిద్రలో యున్నట్లు కుమారునికి సౌంజ్ఞ చేసింది.

'మోహన్! రేపే ఎల్లుండో ప్రయాణం పెట్టుకొన్నా - మా నాన్నగారికి కూడా ఆవిషయం చెప్పు.

'— —'

"ఏ విషయం? అనుకొన్నట్లుగా అడిగాడు మోహన్.

"భయపడకు నువ్వు: ఏంలేదు ప్రయాణం-గురించే!" నవ్వుతూ జవాబు ఇచ్చాడు కుమారుబాబు'

"అడిగినప్పుడు బంగారంగానూ, ఈవిషయం ఏమైనా చెప్పి అంటూ తెచ్చావేమోయని భయపడ్డాను. అంటూ గుండె సవరించుకొన్నాడు మోహన్—'

"ఆఁ! నాకామాత్రం ముందుజాగ్రత్త తెలియదూ?

'— — —'

"సరేలే; మరి ప్రభను ఏం చేస్తావ్? అంటూ ప్రశ్నించాడు మోహన్.

"చేసేదేముంది- కూడా తీసుకొని పోతాను—" అన్నాడు కుమారుబాబు—

'కొంచెం మెల్లగా మాటలాడుదురూ? గోడలకు చెవులుంటా యని తెలియవుగాబోలు" అంది హెచ్చరిక స్వరంతో-

'చెల్లీ, ఇంకా భయం ఎందుకమ్మా? నీజీవితాకాశంలో కుమారు చంద్రుడు ఉదయించాడులే. చీకటిరాత్రుళ్ళు నశించాయిలే. స్వర్గ లోనే జీవితంలోని చీకటిరాత్రిలు పోయినందుకు నాకెంతో ఆనందం గాయుంది- ముందునీ అదృష్టం ఎలాయుంటుందో? అంటూ నిశ్చలంగా చెల్లెల్ని దీవించాడు మోహన్.

'ఇంతకీ ప్రభ నాతో రావడానికి నీకు ఇష్టమేగా?' అంటూ యుక్తిగా పలికాడు కుమారుబాబు—

"సందేహంలేకుండా పూర్తిగా ఇష్టపడుతున్నా—' అన్నాడు మోహన్.

అమాంతంగా ప్రభకి సిగ్గుదొంతరలు ఆవరించినాయి.

"బావగారు సరిగ్గా యుంటారంటావా అన్నయ్యా!— అంది ముసిముసినవ్వులతో ప్రభాదేవి—'' ఎందుకుండరు? ఏనాడైతే ప్రేమ పాశంచేత నన్ను బంధించావో ఆనాటినుంచే నీహృదయమనే రోటికి కట్టివేయబడ్డాను' అన్నాడు కుమారు ఛలోక్తిగా—

ప్రభ మరింక మాట్లాడలేకపోయింది—

"బావా; ఈరహస్యం నీకుతప్ప మరింకెవ్వరికీ తెలియనివ్వకూడదుసుమా అంటూ హెచ్చరించాడు కుమారుబాబు—

'ఎంతమాట; నాకు తెలుసునులే— అన్నాడు మోహన్—

"అన్నయ్యా, అమ్మానాన్నని వదలిపెట్టి వెళ్ళమంటావా?'' అంది దీనవదనంతో ప్రభాదేవి—

'చెల్లీ! నీకు పిచ్చిగానీ, నీజీవితంలో నిప్పులుకురిపించే తలిదండ్రులుబంధువు లెందుకమ్మా? సతికి పతికంటే ఏముందీలోకంలో?

కుమారుబావ అన్నీచూస్తాడులే- విచారించకు'' అంటూ చెల్లెల్ని ఊరడించాడు మోహన్—' అన్నయ్యా! నేలేచిపోయానని, అమ్మా నాన్నకు అపవాదులురావూ? ఇంతటిఅవమానాన్ని సహిస్తే బ్రతుకుతారంటావా?—'- అందిప్రభ—

"చెల్లీ! ఇంత బేజారువయితే ఎలాచెప్పు ఏఅపవాదూరాకుండా నేచూస్తాగా—, అంటూధైర్యంచెప్పాడు మోహన్—

'బావా! ఎల్లుండిరాత్రి బండికి స్టేషనుకు ఎలాతీసుకువస్తావో రా! నేనుమాత్రం స్టేషనువద్ద కలుసుకొంటాను- బండిఎక్కించిమరీ వెళ్లాలిసుమా, రహస్యంగా తీసుకొనివచ్చే భారంనీది- అంటూ మోహన్‌ను ఉద్దేశించి చెప్పాడు కుమారుబాబు—

'ప్రభా! దేనికైనా ధైర్యం అనేదియుండాలి—, ధైర్యం సగం బలం- అన్నారు పెద్దలు- భయపడకు— అంటూ ప్రభకి ధైర్యం చెప్పాడుకుమారు-

'అన్నయ్యా! కొన్నాళ్లుపోయాక నువ్వూరావాలిసుమా—" అంది ప్రభ—

'అలాగేలే! ముందునీ సంసారంసరిచూసుకో- తర్వాత నేరావడానికి, ఉపాయాలు చూస్తాగా! కొద్దిరోజులలో నాన్ననీ ఒప్పిస్తాలే! ముందు మీకార్యం సాగించండి-, అంటూ హెచ్చరించాడు --

'బావా! మరినేవెళ్ళివస్తాను. రేపురానుసుమీ! ఎల్లుండిరాత్రి ప్రయాణం మరచిపోకేం—

'ప్రభా! వెళ్తున్నా- జాగ్రత్తగారా!- అంటూ కుమారుబాబు మెల్లగా మెట్లుదిగి వచ్చేసాడు—

గోదాం.రిగట్టు వెంబడినడచి ఆర్యాపురంలో యున్న తనఇంటికి మెల్లగాచేరాడు కుమారుబాబు—

♦ ♦ ♦ ♦

"ఎక్కడికి వెళ్లావురాబాబూ, అంటూ లక్ష్మణరావుగారు ప్రశ్నించాడు.

'పనుండిస్నేహితుడి ఇంటికి వెళ్లాను నాన్నగారూ,-' . అంటూ క్లుప్తంగా జవాబిచ్చి పడుకోవడానికై వెళ్లిపోయాడుకుమారు.—

రాత్రింతా తనప్రయాణాన్నిగురించే ఆలోచిస్తూనే నిద్రాదేవి ఒడిలో నిద్రించాడు—

మరునాడే తండ్రివద్దచెక్కుతీసుకొని కావలశినంత సొమ్ము ఆంధ్రాబ్యాంకునుండి తెచ్చుకొన్నాడు ప్రయాణానికి- అన్నీసిద్ధపరుచుకొన్నాడు- ప్రేమజీవులు ఇలాపరారి అవుతున్నారంటే తప్పుందా!

జీవితానికి శాంతిసౌఖ్యాలు- స్వాతంత్రములేనప్పుడు జీవించడం మహాకష్టసాధ్యము

అందులోనూ ప్రేమైకవివాహాలని అర్థంచేసుకోలేని ఈమూర్ఖప్రపంచంలో ఇంకాచాలవరకు పురాతన పద్ధతులలోనే వివాహాలు జరుగుతున్నాయి—

స్త్రీ పురుషులు ప్రేమించుకోవాలి- ప్రేమతత్వం తెలుసుకోవాలి- ప్రేమించే పెళ్లిచేసుకోవాలి- అప్పుడే అది ఆదర్శజీవితమనిపించుకొంటుంది- కాదంటారా—

అవునుమరి- ప్రేమజీవులకు స్వాతంత్ర్యము ఈయకపోతే తెగించి, పరారికారూ—

పంజరములో చిక్కి- శాంతి సౌఖ్యాలు నశింపచేసుకొన్న చిలుక ఏంచేస్తుంది—

ఎన్నటికైనా తరుణంవస్తే యజమానిని వంచించైనా పరారి అయి స్వాతంత్ర్యజీవనంకోసం పాట్లు పడుతుంది--

చేజిక్కిన పిట్టయినా సమయంవస్తే పరారిఅవదూ,

కారణం?- స్వాతంత్ర్యంకోసం- స్వాతంత్ర్యంలోనే జీవితసోపానాలున్నాయి- అవి అందుకొంటేనే జీవితంతరిస్తుంది—

పరారి అవడం లోకసహజం! నేచురల్—

పరారి అయినంతమాత్రాన ఏంచేయగల్గిందీ నిర్బంధనపు సంఘాలు-శాసనాలు?

ప్రభాదేవి- కుమారుబాబు వెళ్లిపోయారు-

ఒక్కమాటచేత ప్రపంచాన్నంతా కట్టిపారేశాడు మోహన్ మోహన్ తెలివిగలబుర్ర—

మోహన్ వంటి ఆదర్శపురుషులీ విశాలప్రపంచంలో యుంటే భారతస్త్రీల బానిస జీవితాలు ఇట్లుండుకుండును?

లేక కుమారుబాబు వంటి నిర్మలహృదయులుంటే భారతనారీమణుల జీవితా లెందుకు అపవిత్రమవును?

ప్రేమలో నే కామం- కామంలో నే ప్రేమ—

ప్రేమ కామప్రేరితం- కామం ప్రేమసంబంధి—

కాని! కుమారి ప్రభ ప్రేమ నిర్మల నిర్వ్యాంచిత ప్రేమ! నీరు పల్లానికే ప్రవహిస్తుంది- ప్రేమ హృదయ సముద్రంలోకే ప్రవహిస్తుంది

౫

నిర్ణయించినరోజున చాలచల్లగానూ తెలివితేటలుతోనూ ప్రభ హృదయాన్ని పదిలపరుస్తూ రాత్రిబండికి ప్రభనుఎక్కించి కుమార్ కు వప్పగించి ఇంటికివచ్చి ఏమీఎరుగని నిరపరాధిలాపడుక్కొని నిద్రపోయాడు నిశ్చలంగా మోహన్.

తూరుపు తెల తెలవారింది- మేలుకొలుపు పాటలు పాడుకొంటూ ఎవరో గోదావరిస్నానానికి వెళుతున్నారు— పక్షులుధ్వనిచేస్తూ ఆహారాన్వేషణార్థం గూండ్లనువిడచి పసిపాపలను విడువలేకపోతున్నాయి,

అయ్యో! అయ్యో! అంటూ దిక్కుతోచని మొహంతో మోహన్ మంచంవద్దకువచ్చింది ఆదుర్దాగాలక్ష్మమ్మ

ఏమిటే? అంటూ కళ్ళునులుపుకొంటూ లేచాడు మోహన్,

ప్రభకనపడటంలేదురా, చూడరా . . . అంటూ లక్ష్మమ్మ విలపించసాగింది,

ఎక్కడికుపోతుందే! సరిగ్గాచూడు, దొడ్లోకిగాని వెళ్ళిందేమో! అని ఏమీఎరుగనివాడిలా వెదకటం ప్రారంభించాడు—

పోయినదానికి పలవరింతలెందుకురా, జీవా. అంటూ బిచ్చగాడు పాడుకొంటూ పోతున్నాడు ఆదారినెంబడే—

అయ్యయ్యో! ఇంకెక్కడిదొడ్డిరా, అన్నీ తిరిగానురోయ్! అంటూ మరింత ఏడ్వడంప్రారంభించింది.

అమ్మా! కేకలుమాత్రంవేయకు, నేచూస్తానుండు, అంటూ తప్పటడుగులు వేసుకొంటూ దొడ్లోకివెళ్లాడు మోహన్-

అంతా కొంతసేపువెదికారు-

మోహన్! ఈఉత్తరంఏమిటోచూడు, దానిమంచంమీద యుంది' అని వణికేచేతులచే మధుసూధనరావుగారు ఉత్తరాన్ని అందించారు.

సంగతంతా తెలిసియుండేగూడ 'ఏమీఎరుగనివాడిలా నటించి ఆఉత్తరం చదువుకొన్నాడు,

కొంచెం గట్టిగాచదవరా! కొంపఏమీ మునగలేదుగదా? అంటూ లక్ష్మమ్మ కళ్ళనీరుతుడుచుకొంది.

జర్గిందేదో జర్గిపోయింది, కేకలుమాత్రం ఎవరూవేయడానికి వీల్లేదు, అనికోపంగాపలికి హెచ్చరించాడు తలిదండ్రులకు మోహన్,

ఏదో కొంపమునిగిపోయిందిరోయ్ . . . _అని లక్ష్మమ్మనెత్తి బాదుకోవడం మొదలుపెట్టింది.

ఒరేఅబ్బాయ్! పోతేపోయిందిగాని, బ్రతికియుందా? మెల్లగా ప్రశ్న వేసారు మధుసూధనరావుగారు.

బ్రతికియుండక చచ్చిందనుకొన్నారా? వినండి, దీనికంతా కారణముమీరే—

అదేమిట్రా— అలాఅంటావ్?—

అవును, నిజంగా మీరేకారకులు, చిన్నప్పుడే పెళ్ళిపెళ్ళంటూ దానిమెడలో ఉరిత్రాడుకట్టించారా? ముండని, ఇంట్లో కూర్చోబెడతారా? దానికర్మకొద్దీ అదివిధితంతువయింది. అంతమాత్రంచేత యావ్వనంలోయున్న పిల్లను అలానిర్బంధంచేసి యుంచుతారా? పెళ్లిచేస్తే

అపరి[illegible] [illegible] [illegible] [illegible] జరిగింది? అంత కంటె ఎక్కువ [illegible] — [illegible] [illegible] సౌఖ్యంకోసం లేచి పోయింది— [illegible]?

"[illegible] [illegible] [illegible] [illegible] [illegible]గా లక్ష్మమ్మ—

"[illegible]! [illegible] [illegible] [illegible] [illegible]దానికి వీల్లేదు— ఓపికయున్న [illegible] [illegible] [illegible] [illegible]ని చూసింది— లాభంలేక [illegible] [illegible] [illegible] [illegible] [illegible]? మంచిపనే చేసింకంటా! [illegible] [illegible] [illegible] [illegible].

"[illegible]! [illegible] [illegible] [illegible]? మధుసూధనరావుగారు [illegible] [illegible] [illegible] [illegible]—

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] అపూర్వ సేవాశక్తి ఉం[illegible] [illegible] [illegible] [illegible] అనేమాటలే ప్రతిధ్వనిస్తూ [illegible].

'అప్పుడు [illegible]! [illegible] [illegible] [illegible] భార్యగతిస్తే, ఏంచేస్తారు? [illegible] [illegible]?

[illegible] [illegible] [illegible], ప్రజలు ఒప్పుకొంటారా?

స్త్రీ[illegible] [illegible] [illegible] [illegible]? [illegible] [illegible] సంసార సుఖం అనుభ[illegible] [illegible] [illegible] [illegible]?

స్త్రీ[illegible] [illegible] [illegible] [illegible] [illegible]చే ఎము కలగూ[illegible] [illegible] [illegible]? [illegible] [illegible] [illegible]కొన్నారా" అంటూ చకచకా [illegible] [illegible] [illegible]చేసరికి ఆతలి దండ్రిలిద్దరూ [illegible].

ఒక[illegible] [illegible] [illegible] [illegible] సంతోషము కలుగుతోందేగాని [illegible] [illegible] [illegible].

"అయితే దానికి నువ్వే ప్రోత్సాహం ఇచ్చియుండాలి- లేకపోతే దానికంత గుండె నిబ్బరం ఎక్కడుంది? అంది కోపంగా లక్ష్మమ్మ—

"అలాగే అనుకోండి- అందులో తప్పేముంది? జీవితానందం కోసం నరకకూపం వదులుకోక మీ వద్దనే యుంటుందనుకొన్నారా? దాని విషయమై మీరు నే చెప్పే సలహా వింటారా లేదా? వినకపోతే ఇక్కడ నేగూడా ఎందుకూ? నేనూ దేశాంతరంపోయి దేశసేవచేసు కొంటూ బ్రతుకుతాను- వింటారా లేదా చెప్పండి' అంటూ నిక్కచ్చిగానే అడిగాడు తలిదండ్రులను మోహన్.

మధుసూధనరావుగారి మొహాన కత్తివాటుకి నెత్తురుచుక్క లేదు. ఏంచేయడానికీ పాలుపోవడంలేదు.

'ఇదేంనాటకంరా? అపవాదులు నెత్తినపారేసి అదిపోయింది- అదీగాకుండా నువ్వూ పోతానంటే ఎలాచెప్పు? ఎంత నీమాటలువిన్నా లోకాన్ని, ప్రజలను కట్టగలమూ? అంటూ ప్లీడరుగారు పలికారు సహజయుక్తంగా—

"తప్పకుండా కట్టివెయ్యగలము- ఎలాగంటారా? ఎవరైనా ప్రభనుగురించి అడిగితే, ఇలా లేచిపోయిందని చెప్పక, అమ్మమ్మగారి ఊరువెళ్ళిందని చెప్పండి- అలాగే కాలంగడపండి- తర్వాత సంగతి ఆలోచిద్దాము—" అంటూ తను వేసుకొన్న ప్రయత్నాలన్నీ తలిదండ్రులకు చెప్పాడు.

'సరేలెండి! ఇప్పుడు చెబుతారు వేదాంతంకబుర్లు—జరిగిందేదో జరిగిపోయింది—నేచెప్పినవిధంగా మాత్రం చెయ్యండి—జాగ్రత అంటూ మరల వక్కసారి హెచ్చరించాడు—

చెల్లెలు నిమిత్తం అలా త్యాగంచేసిన అన్నయ్యలు ఈవిశాల ప్రపంచంలో నూటికి వక్కరైనా యున్నారంటారా?

అట్లాయున్నరోజున సోదరీమణుల అభాగ్యజీవితాల్లు ఇట్లుండు

కుంటాయ్? అలాంటి అన్నయ్యలే యున్నప్పుడు ప్రేమసామ్రాజ్యంలో ప్రేమికులకు తగువు లెందుకుంటాయ్?

లేఖవ్రాసి ప్రభమంచంమీద యుంచినది మన మోహన్ అని పాఠకులు గ్రహించియేయుంటారు --

అబ్బ! ప్రేమోపాసకులకు సంకెళ్ళు తగిలిస్తే మాత్రం వారి ప్రయత్నాలు వృధాకావుగదా—

మన్మథుని బాణశరపరంపరలకే ఆసంకెళ్ళువీడిపోతాయి-ప్రకృతిలో ఎంత ఆనందం ఇమిడియుందో చూడండి?

ఎంతనిర్బంధిస్తే అంతత్వరలో విడుదల!

౬

అది- రంగూన్:—

రంగూనులో రాణీపురంచూడటానికి చాలా బాగుంటుంది—

రాణీపురంలో రకరకాల రమ్యమైన భవనాలూ, పార్కులూ ఉన్నాయి- దగ్గరగానే హార్బరు. బీచ్ కూడాయుంది.

రాణీపురంలో కుమార్ బాబు ఓభవనాన్ని అద్దెకుపుచ్చుకొన్నాడు—

"భవనాన్కి చుట్టూ పెద్దఆవరణ"

ఆవరణలో చక్కని ఉద్యానవనంయుంది—

'వసంతునిరాకతో తనివితీరగా చెట్లనుండి ఎగిరేకోయిలలుకూ' అంటూ ప్రణయగీతాలు పసందుగా పాడతాయి—

'వసంతుని చూసి ఆనందం పట్టలేక ప్రణయగీతాలు ఆలాపించాయంటే ఆశ్చర్యము ఏముంది—

"కూ—"కూ—అనే కోయిలమ్మ కంఠస్వరంలో ఎంతరాగ సుధారసము ఇమిడియుందో చూశారా?

వసంతునిరాకతో కోయిలమ్మకానందము, ఉద్రేకము వాటం, తలవేపుట్టుకొస్తాయి —

కొమ్మకొమ్మకూ పూలు పూసి, చిగురుటాకుల గుబురులో కదలక మెదలకయుండి వసంతుని రాకను వినిపిస్తూ, ఓరకంటితిని చూస్తూ, ఆనందడోలికల్లో తేలిపోతూ, ప్రకృతిని ఉన్మాదింటూ ప్రేమప్రణయగీతాన్ని ఆలాపిస్తుంది —

వసంతంలో వాటికి ఎంత ఆనందం!

"కొందరి జీవితాల్లో శీతాకాలం—కొందరి జీవితాల్లో వెలుగు అమావాస్య పౌర్ణమిలాగా, చీకటి వెలుగుల కలయికతోనే జీవితం సాగుతుంది- ఆ చీకటి వెలుగులలో కష్ట సుఖాలు గోచరిస్తుంటాయి—అబ్బా! ప్రకృతి గర్భంలోని భగవంతుని విచిత్రసృష్టికి, ఆపరమేశ్వరుడ్ని ఏలా అభినందించాలో గదా?

సాయంత్రం ఆరుగంటలు అయింది—

అప్పుడే అలసి అలసి సూర్యభగవానుడు సముద్రస్నానానికై పోతున్నాడు—

అప్పుడే ఆఫీసునుంచి వచ్చిన కుమార్ బాబు డాబాపైన చల్లటి గాలికోసం కూర్చున్నాడు.

అస్తమిస్తున్న అరుణ కాంతులలోని అర్ఘ్యరేఖలు ఆతని నేత్రాలలో ప్రతి ఫలిస్తున్నాయి

దగ్గరగాయున్న సముద్రప్రవాహంహోరు వినబడుతూయుంది—

కుమార్ హృదయం ప్రకృతికి ప్రేరేపింపబడింది—

ప్రభావతి పొరుగింటి డాబాపైకి వచ్చి కుమార్ ప్రక్కనే నిలబడింది—

-రాణీ కాఫీ [illegible]—" అంటూ ప్రభ తామరతూండ్ల లాంటి చేతులు [illegible] లో [illegible] పెట్టాడు'

"[illegible] చేసిన కాఫీఇదుగో,—

అంటూ ప్రభావతి [illegible]

"ఆహా [illegible]—"

'ఏం [illegible] తం—'

అంటూ మి[illegible]—

"అబ్బ! [illegible]?" అంటూ కాఫీ తాగింది ప్రభావతి.

'ప్రభా, [illegible] బాబు—

ఆచిన్ని [illegible]—

"ప్రభ [illegible]" అని [illegible]బు

"[illegible] పంటకిగా పంపకు తెల్సిందా?—"

'[illegible]? పిల్లపేమయంలో తల్లి తీసుకొనే బాధ్య[illegible]

"ఎలాగ [illegible]!"

"అబ్బ; [illegible]? అకి [illegible]మునా?

"[illegible] ముల్లి [illegible]లితం—"

అంటూ నవ్వడం ప్రారంభించాడు కుమారు.

ప్రభాదేవి సిగ్గుతో [illegible].

'పాపం; [illegible] ముద్దుముచ్చటలు తీర్చేవారే లేకపోయారు?—

'మరే, [illegible] ప్రభ—

"[illegible] అప్పులైనా ముడుచుకోవచ్చు [illegible].

'ఆహాఁ, అలాగా దేవీ! కవితాధోరణి నీకూ అబ్బిందే!అంటూ దగ్గరగాచేరి గాఢాలింగనం చేసుకొన్నాడు ప్రభని—

ప్రభ బుగ్గలమీద వెన్న చిలికినట్లు ముద్దులవర్షం చిలికింది— వీరిద్దర్నీ చూస్తూ ఓపక్షులుజంట కబుర్లుచెప్పుకొంటూ ఆసమయంలో ఎగిరిపోయాయి-

'కుమారు! మనసంగతి తెల్సినతర్వాతనైనా మనబంధువులు చూడటానికి వస్తారంటావా?"

"నిజానిజాలు తెల్సుకొంటే, బుద్ధిమంతులైతే వస్తారు- వాళ్లు రాకపోతే మనకేంలోటు చెప్పు-

"ఏమీలోటులేదు— కానీ; కుమారుబాబూ! అన్నయ్యవద్ద నుంచి ఉత్తరంవచ్చి చాలరోజులయిందిగదూ? ఓకార్డువ్రాసి పడ వేయండి!'

'అలాగేలే! అదీగాక అన్నయ్యఇక్కడకువస్తానంటూ డెందుకూ?

"మనం అంటే మహాసరదా అన్నయ్యకి- ముచ్చటగా మనతో కాలంగడపాలని అన్నయ్యఉద్దేశ్యం-

ప్రభ పెన్నువగైరాలంతా త్రుటిలోతీసుకొనివచ్చింది-

ఉత్తరం వ్రాయడంపూర్తిచేసి ఇలాచదివి వినిపించాడు-

క్షేమం రాణీపూర్- రంగూను-

డియర్ బావా! 16–12–1941

ఇక్కడప్రభవగైరా అంతాక్షేమం- నీవద్దనుంచి లేఖవచ్చి చాలరోజులయింది- ఇక్కడయుద్ధపువార్తలు వింటోంటే మాకే తీరని భయంవేస్తోంది. ఏక్షణానికి ఎలాయుంటుందో ఊహించలేంగా? ఆకారణంచేత ప్రస్తుతంనీప్రయాణం తప్పుచేయవలశిందని మేమిద్దరమూ కోరుతున్నాము. బావా! దూరదేశంవచ్చి మేముపడేబాధలు నీకెలా తెలుస్తాయి? రేపో, నేడో జపానువిమానదాడి జరుగునని అనుకొంటు

రు- ఇంతకంటె ఎక్కువవివరాలు వ్రాస్తే సెన్సారువాళ్ళు బ్రతకనివ్వరు. మేమంతా తగుజాగ్రత్తలోనే యున్నాము. మాకోసం నీవేమియూ కంగారుపడనవసరంలేదు.

జవాబులుమాత్రం వ్రాస్తూవుండు.

ఇట్లు

నీ సదీయ శ్రేయోభిలాషి

కుమార్ బాబు— బి. ఎ, బి. ఇ

ఆమాత్రంవ్రాస్తేచాలు. అంటూ ఆఉత్తరాన్ని కవరులోపెట్టి అంటించి భర్తకుఇచ్చింది ప్రభాదేవి.

ప్రభా? విమానదాడి జరుగుతున్న సమయంలో ఏంచెయ్యాలో తెల్సుగా? అలాంటివార్తలు విన్నవెంటనే ఆక్సిసువదలి వచ్చేస్తాలే! అంతవరకూ జాగ్రత్తగా మాత్రం యుండు— అంటూ క్లుప్తంగా గమనించవలసిన ముఖ్యవిషయాలు చెప్పాడు.

ఆసమయంలో బర్మా ప్రజలకు సరిగా నిద్రపడుతుందంటే నమ్మవలసిన విషయమంటారా?

ఏక్షణానికి ఏఉపద్రవం వస్తుందో ఈజీవులు తెల్సుకోలేరు గదా—

—♦—

2

మధుసూధనరావుగారింట్లో ప్రభలేని కారణంచేత ఇల్లుచాలా చిన్నబోయింది- ప్రభఅప్పటికి వెళ్ళి పదాదిపైన అయిపోయిందిరోజూ ఆదంపతులకు ప్రభజిజ్ఞాసే,

[illegible] ఉన్నాయి- తమ సంతతిలోని [illegible] ప్రేమా నురాగాలు [illegible].

రోజూ [illegible] వచ్చాడు మోహన్ [illegible] —

మోహన్ [illegible] ? [illegible] ఎలా గునా [illegible] రేపు రేపని [illegible] — అంటూ మధు సూధనరావుగారు [illegible] —

"[illegible]" అంటూ లక్ష్మమ్మగారు [illegible] —

"[illegible] మాట యినా అనడానికి [illegible] లక్ష్మణ రావుగారి [illegible] నాతో కూడా మదాసులో చదువు [illegible] కుమారు బాబు — [illegible] ఇప్పుడో పెద్ద ఇంజనీరు — [illegible] ఉన్నాయి — మన ప్రభకి ఇప్పుడు [illegible] ఉత్తరా లలో వ్రాశాను. [illegible] బాబు —" అంటూ మోహన్ [illegible] మధు సూధనరావుగారి [illegible] వచ్చాయి —

'అయితే [illegible] లో ఉండిపోగా? —

[illegible] బాబు [illegible] —

ఎందుకైనా నామంచిది [illegible] వ్రాశేస్తే మంచిదేమో, [illegible] లక్ష్మమ్మ.

———

౪

గుండెనిబ్బరం- ప్రాణసుఖంలేకపోతే జీవితం గడవడం మహా కష్టము- దానినే మనస్సు సరిగ్గాలేదంటూ పలుకుతూ యుంటారు— మనస్సు సరిగ్గా లేనపుడు ఎటువంటి ఆలోచనలు పుడతాయో చూడండి! అందుకే- థింకింగ్ మైండ్ ఈజ్ ది డెవిల్‌ల్సు వర్కుషాపు అన్నారు—

ఆసమయంలో మంచిఉండనే ఉండదు- రాబోయే మంచినైనా చెడుక్రింద తలుస్తాము- ఆవిధంగా బర్మాప్రజలు విమానదాడి జరుగుతుందేమో అనేభయంతోనే అల్లాడిపోయారు.

అది డిశంబరు 23 తేదీ- విమానదాడి జరుగవచ్చునని ప్రజలకు ముందే హెచ్చరించారు రక్షణశాఖవారు.

ప్రభాదేవి ఇంట్లో ఏదో పనిచేస్తోంది- కుమారు వెళ్ళి అప్పటికి రెండుగంటలుపైగా అయివుంటుంది- ప్రభగుండెలు హఠాత్తుగా ఆగినంతపని అయింది. రక్షణశాఖవారి ఈలలు, అరుపులు ప్రభచెవిలో ప్రతిధ్వనించాయి- సైరన్‌కూత మారుమ్రోగింది- విమానాలహోరు వినబడింది.

'హెయిర్ రెడ్ హెయిర్ రెడ్, బి కేరిఫుల్'' అంటూ ఎ, ఆర్ పి, వారు అరుస్తోనేయున్నారు- ప్రభహృదయంలో భయజ్వాలలు ఆవరించినాయి— ప్రజలకోలాహాలం ఎక్కువయింది- ఒక్కసారి భర్త ఘాటోవద్దకువచ్చింది. బాంబులప్రేలుడు ధ్వని ప్రభను గింగురులెత్తించేసింది. ప్రక్కనింటివారంతా పరుగులు తీసారు— ఎక్కడి సామాను అక్కడే వదలి ప్రాణరక్షణార్థమై పారిపోయే ప్రజలను చూచేసరికి ఆమెకేమియూ తోచలేదు. కుమారుకోసం ఎదురుచూస్తూ కూర్చొంది భయంతో- ఎంతకీ భర్తరాకపోవడంవల్ల ఆమెహృదయం మరింత వ్యాకులతచెందింది- చిన్నదానిని హృదయానికి హత్తుకొని భర్తకోసం

ఎదురుచూస్తూంది- బాంబులు ప్రేలుతున్నాయి. రక్షణశాఖవారు అరుస్తూనేయున్నారు- ఎవరితోవారు చూచుకొంటూనేయున్నారు. పిరికిజ్వాలలు ఆమెహృదయంలో చెలరేగాయి- ఆమెకూడా చేయునది లేక చిన్నిదానిని ఎత్తుకొని పరుగుతీసింది- దాడి ఇంకా జరుగుతూనే యుంది- ప్రభాదేవి అర్థంలేకుండా పరుగుతీసింది.

♦ ♦ ♦ ♦

"ఏయ్! ఆగు- చనిపోతావ్" అంటూ అమాంతంగా పరుగు తీసిన కుమారుబాబుని హఠాత్తుగా పట్టుకొని ఆపుచేసి ట్రెంచ్‌లోకి తీసుకొనిపోయారు కొంతమంది రక్షణశాఖవారు—

'వదలండిబాబూ! పోతేపోతాను—అదుగో! నాభార్యాపిల్లలు-' అంటూ ఎంతో బ్రతిమాలినా వినలేదు రక్షణశాఖవారు.

ఆసమయంలో తనఆశాసౌధాలన్నీ కూలిపోయినట్లు దిక్కులు పిక్కటిల్లేలాగ ఓఇల్లుకూలి శిధిలమయింది- పరిభాదేవి చిన్నిదానితో పరుగు తీయడం కళ్ళారాచూసాడు- తృటిలో ప్రభాదేవి అదృశ్య మయింది. ఆసమయంలో అతని భగ్నహృదయాన్ని, ఆరాటాన్ని ఏఅనుభవశాలీ వర్ణించలేడనే నాఅభిప్రాయము.

ఆల్‌క్లీర్ అన్నట్లు సైరన్ ప్రశాంతంగా కూసింది- విమాన దాడి ఆగిపోయింది- కుమారుబాబు పరుగుతీసాడు— పాపం! సమయం దాటిపొయ్యాక ఏంప్రయోజనం? ప్రభాదేవి మాత్రం కనుపించలేదు. పట్టణమంతా గాలించేసాడు— శిధిలగృహాలన్నీ తిలకించాడు. చేయవ లసిన ప్రయత్నాలన్నీ చేసాడు—

తనఇంటి నంతటినీ పరిశీలించాడు. ఎక్కడ సామానులన్నీ అక్కడే ఉన్నాయి— కాని, ప్రభలేనపుడు ఆగృహాన్ని- ఏం అందం ముంటుంది!

'ప్రభా! ప్రభా—!' అని పిచ్చివాడిలా అరిచాడు ఒక్కసారి— కానికానవస్తుందా తన ప్రేమమూర్తి? బావురుమని ఏడ్చాడు- ఆశిథిల హృదయారాటం ఆసమయంలో తిలకించే దెవరు?

ఎన్నో తలంచరాని తలంపులు తలచాడు- చిన్నారి ప్రభ మరణించేయుంటుందని నిశ్చయించుకొన్నాడు—

అదే ఆతని సెల్ఫ్ శాటిస్ ఫేక్సను.

రంగూను జపానువారు ఆక్రమించారు— కుమారు వారిచేతుల్లో చిక్కిపోయాడు— ప్రేమజీవులకు ఎటువంటి అవస్థలు సంభవించాయో చూడండి! ప్రేమమయుల పరిణయము ఇలా విచ్ఛిన్నము కావలసిన దేనా—?

ఇప్పుడు కుమారుకి "బ్రతుకు చీకటి రేయి—"

౬

యుద్ధంవలన బర్మాజనులంతా హడలిపోయారు— పత్రికలన్నీ యుద్ధపువార్తలతోనే నిండిపోయేది. ప్రజలంతా అనేక అహోరాత్రాలు అశాంతిలో అటమటించి పోయారు- తినడానికి తిండియుంటే కట్టుకోవడానికి బట్టలేనంత పరిస్థితి ఏర్పడింది— పేరుమోసిన భవ్యభారత దేశం గొడ్డుబోయిందా? అన్నారు అంతా- ఎలాగయితేనేమి యుద్ధం పేరిట దేశంలో క్షామం బయలుదేరింది— దేశవీరులు వీరమరణం పొందారు_ ఏక్షణానికి ఏజీవనసౌధం కూలిపోతుందో, ఏసమయానికి ఏఆశావృక్షాలు మొదలంట నరుకబడుతుందో అని అనుకొనే బర్మా ప్రజల ప్రాణాలు అరచేతుల్లోకి వచ్చాయి ఇప్పుడు.

"బర్మా విమానదాడి- జపానువారి ఆక్రమణ" పేపర్లు అమ్ముకొనేవాడు అరిచాడు ఒక్కసారి వళ్లు జలదరింపుతో—

మధుసూధనరావుగారిగుండెహఠాత్తుగా ఆగినంతపనిఅయింది- గబగబా ఒకపత్రికకొని పుటలు తిరగవేసారు- ప్లీడరుగారు తాను నిల్చున్న ప్రదేశంనుంచి కాలుకదపలేకపోయారు- ఒంటినిండా ముచ్చెమటలు పోసాయి- పెదవులమీాది తడి ఆరిపోయింది- కళ్ళు నీరు కార్చారు- ఆయన తడబడుతూ ఇల్లుచేరారు- మొఖాన కత్తివాటుకైనా నెత్తురుచుక్క యుండదు.

"ఏమయింది?" అంటూ, మోహన్, లక్ష్మమ్మ ఆదుర్దాగా అడిగారు—

"బర్మాపని- అందరిపని అయిపోయింది" అని ప్లీడరుగారు అనేసరికి లక్ష్మమ్మ గుండె నీరైపోయింది-

మోహన్ తలిదండ్రులనెంతో ఊరడించాడు- పాపం! అంతా ప్రభమీాద ఆశవదులుకొన్నారు.

౧౦

విమానదాడి సమయంలో స్వప్రాణరక్షణార్థమై చాలామంది పారిపోయిబ్రతికి బయటపడ్డారు- ఎవరిత్రోవవారు చూచుకొన్నారు— బంధువులను, సుతులను, సతులను ధైర్యంతో విడచిపోయిన జీవులహృదయారాటం ఏమని వర్ణించగలను పాఠకులు హృదయాలలో కష్టసుఖాలను ఒక్కసారి ఊహాగానంతో చిత్రించుకొంటే అర్థమవుతుంది- బర్మాయుద్ధపువార్తలు, వింతగాథలు విన్నవారి కందరికీ తెలుసు—ఆ విధంగా భర్తనువదలి, విధిలేక పరారిఅయిన జీవులలో ప్రభాదేవి ఒకతె— దారితెన్నూలేని త్రోవలో నడచి పోతోంది. చిన్ని

దానితో- భర్తను, ప్రేమమయుడైన ఆకుమార్ బాబును వదలివచ్చిన ఆమైకంలో దారీతెన్నూ కనబడటంలేదు ఆమెకు. ఆమెదృష్టిలో అంధకారము అలుముకొంది- ఆవిధంగా ఎంతదూరమని నడుస్తుంది! ఎచ్చోటకనిపోతుంది? అనిర్జన కీకారణ్యంలో దారిచెప్పేవారెవరు?

ప్రభాదేవిహృదయంలో ఆకలి ఆరాటము ఎక్కువయింది— పిచ్చి ఆవరించింది— తానేస్థితిలోయున్నదీ ఆమెకు తెలియటంలేదు— అనేకవీనుగపెంటలు దాటింది- నెత్తురుటేరులను ఈదింది—చిన్నదీ, దాహంఅంటూ పలవరిస్తొంటే ప్రభాదేవి హృదయంలో భీకరదావాగ్ని ప్రజ్వరిల్లింది— కాని! ఆరణ్యంలోక్షుదార్తులను కాపాడేదెవరు?—

ఆతల్లీకూతుళ్ళ నిర్భాగ్యస్థితిచూస్తూనే స్వార్థంతో రంయ్ మంటూ రెండుకారులు వెళ్లిపోయాయి— కాని—

ప్రభకూడా సొమ్మసిల్లిపడిపోయింది- రోడ్డుకు అడ్డంగా వారిద్దరూ పడిపోయారు. కాళ్ళూచేతులూ కొట్టుకొంటున్నాయి—

రంయ్ మంటూ పుష్పవిమానంలాగ ఓటూరింగుకారువచ్చి ప్రక్కనే ఆగింది— "వారిద్దరినీ త్వరగా కారులోచేర్చు-" అంటూ కారులో వచ్చినయువతి ఆజ్ఞాపించింది. డ్రైవరుని- ప్రభ, చంద్రప్రభ కారులో ఎక్కించబడ్డారు— కారుశరవేగంతో మిట్టపల్లాలు, పొలాలు' దాటిపోతోంది— కారులో యున్న యువతి వారిద్దరికీ శీతోపచర్యలు చేసింది- ఇద్దరూ తెప్పరిల్లారు కొంతసేపటికి—

"డ్రైవర్! మదరాసు రూటుకిపోనియ్—ఆజ్ఞాపించింది ఆయువతి- ప్రాణాలు రక్షించిన ఆయువతికి కృతజ్ఞతా పూర్వకంగాప్రభాదేవి చేతులు జోడించి నమస్కరించింది—

'ఫరవాలేదమ్మా! పడుకో-కాస్సేపు—" అంటూ ఓదార్చిందాయువతి—

అలా ఎంత సేపు- ఎన్ని రోజులు నిద్రపోయారో వారు! బ్రతికి బయటపడ్డామని మాత్రం తెలుసుకొంది ప్రభాదేవి—

ఇంతకీ ఆయువతి ఎవరు? ?

రంగూనులో రాణీపురంలోయున్న కింగ్ హాస్పిటల్‌లో హెడ్ నర్సు- పేరు రోజా! క్రిష్టియన్ వంశస్థురాలు- మంచిఅనుభవమైనస్త్రీ- కుమార్ బాబును బాగుగా ఎరుగును- ఎంతో దయామయురాలుఆమె కూడా ఒకప్పుడు భగ్నప్రేమ పిపాసి!

౧౧

ఆనాటికి ప్రభాదేవి మనస్సు కొంతకుదుట పడింది—గర్భిణి కావడంవలన ఆయాసంగా మంచంమీద పడుక్కొని యుంది- ఆమె ప్రక్కనే రోజాకూడా ఆసీనురాలై కూర్చొంది- ప్రభాదేవి మొదటి కాన్పుకు రోజావే సహాయం చేసింది- ఛాయాచాయగా ఇప్పటికి రోజా జ్ఞాపకంవచ్చింది ప్రిభకు ..

"రోజా! నాకుమార్ లేనప్పుడు నేజీవించిమాత్రం'—అంటూ ప్రభకళ్లనీరు పెట్టుకొంది—"నువ్వలావిచారిస్తే ఏమీలాభంలేదు- విధి కృతానికి ఎదురు లేదుగదా! ప్రభా! నాశాయశక్తులా కుమారుకోసం ప్రయత్నంచేస్తాను- విచారిస్తే ప్రాణహాని సుమా"—అంటూ హెచ్చరించింది—

"అబ్బ! నీఋణం ఈజన్మలో దీర్చలేను రోజా! అంటూ రోజమ్మకు కృతఙ్ఞత వెల్లడించింది—

ప్రభా! పురుడు అయ్యేదాకా ఏవిషయంలోనైనాఏమాత్రమూ విచారం కూడదు—తెల్సిందా?, అంటూ హెచ్చరించి ముందుగ్లాసు లోని మందు ఇచ్చింది—

'రోజా! నీకు మరల హాస్పిటల్లో పనివచ్చిందా?' అడిగింది ప్రభ

అవునమ్మా అపనే ఇక్కడకూడా ఎక్కువజీతంమీదఇచ్చారు అదుగో! చిట్టికూడా వచ్చేసింది- త్వరలోనే వస్తాను"- అంటూరోజా కారులో జనరల్ హాస్పిటలుకు వెళ్ళిపోయింది—

రోజమ్మ మద్రాసువచ్చి పదిరోజులయింది- అంతవరకు ప్రభ వొంటిమీద తెలివిలేకనే చెప్పవచ్చును- సునాయాసంగా ప్రాపకం వల్ల రోజాతిరిగి ఉద్యోగంకూడా సంపాదించుకొంది—

ఇంతకీ ప్రభాదేవి అదృష్టవంతురాలనక తప్పదు!—

కుమార్ బాబు అమావాశ్యఆకాశాన్ని తిలకిస్తూ వాలుకుర్చీలో కూర్చొన్నాడు- చంద్రుడులేని ఆకాశానికి ఎంతశోభయుంటుందో, ప్రభ లేనిజీవితం కుమార్ హృదయానికి చీకటిరాత్రుప్పయింది-

జీవితాకాశంలో చిమ్మచీకట్లు వ్యాపించినతరువాత, జీవితపు వెలుగుకై చంద్రకిరణాలవంటి ఆశాకిరణాలు ఎలాకనుపిస్తాయి?

దారితెన్నూలేని, అర్థవిహీనమైన ఊహాలతో కళ్ళు బరువుగా మూస్తున్నాడుకుమార్ బాబు-

అప్పుడే నిద్రాదేవిఒడిలో చేరడానికి సిద్ధంగాయున్నాడు- ప్రభ ఛాయాచిత్రాన్ని హృదయానికి హత్తుకొని, మూగవేదనలో ఛాయాచిత్రంమీద అశ్రుబిందువులురాల్చాడు-

ఘర్ ఘర్ మెదివాళీ మేరేఘర్ మేఅంధేరా . . . ! -

నిజంగా నాప్రభ లేకపోవడంవల్ల నేగదా నాహృదయం చీకటి కొట్టుఅయింది- 'ఇంకనాప్రభ నాజీవితాకాశంలో ఉదయించి' వెన్నెల కిరణాలచే చీకటిముసుగులను తొలగింపదా! ఈచీకటిరాత్రుళ్ళే నాజీవితానికి ఆటపట్టుగాబోలు! -

అనుకొంటూ నిద్రాదేవతలో ఐక్యమైపోయాడు కుమార్ బాబు నిద్రలోకూడా ప్రభాదేవి-

బ్రతుకు వెన్నెలరేయి . . . - అంటూ ఆలాపించిన ప్రణయ గీతమే వినవచ్చింది కుమార్ కి

కలవరపునా బ్రతుకు . . . ప్రభా! , . . ! - అంటూ నిద్రలో పలువరించాడు కుమారు,

రాత్రిపన్నెండుగంటలయింది. ప్రకృతిఅంతా నిశ్శబ్దంగాయుంది కీచురాళ్ళధ్వనితప్ప మరేశబ్దము వినబడటంలేదు.

ని — ద్ర — లో — ?

కుమారుబాబు ఓస్త్రీమూర్తిని వెంటాడిపోతున్నాడు.

రావోయీప్రియుడా, చరచరారావోయీ, అంటూ ఆస్త్రీ మూర్తి హంసలాపరుగిడుతోంది.

కుమారుబాబు ఒక్కపరుగులో ఆస్త్రీమూర్తినికలుసుకొన్నాడు

అబ్బ! నల్లత్రాచులా పెనవేసుకొని ఎంత అందంగాయుందీజడ! అంటూ ఆమెనల్లటిజడను పట్టుకొన్నాడు.

కు — మా — రు ! అంటూ ఆపచ్చికబయలులో కూర్చొంది ఆస్త్రీ.

ఆస్త్రీమూర్తిఎవరు — ?

ఆప్రదేశం ఎచ్చోటిది — ?

శరవేగంతో ప్రవహిస్తోన్న ఆసోయగంపు జలప్రవాహము. ఆచిన్ని దృశ్యాలు, ప్రకృతిలోకనబడే జీవితరహస్యము—

దూదిబరుపులాయున్న ఆపచ్చికబయలు —

ఆవరణలో దుబ్బుగాపెరిగిన అడవిచెట్లు — చేమలూ —

ప్రక్కనేయున్న వింతస్త్రీతో కలయిక —

ఇవన్నీ కుమారుబాబు భగ్నహృదయానికి కొంతశాంతిసౌఖ్యాలు తాత్కాలికంగా ఒనగూర్చాయి.

కలతనిద్రలో అది కుమారుకు వెండివెన్నెల—

కు — మా — రు — ! అంటూ ఆరమణిమోము త్రిప్పింది

ఆశ్చర్యము! అసంభవము!

ప్రభా, ఇలాఎలావచ్చావ్? ఇన్నాళ్లూ ఎక్కడికి నన్నువదలి పెట్టి వెళ్లావు? ప్రిభా! చిట్టిబాగుందా? ప్రభా—!" అంతులేనిప్రశ్నల వర్షంకురిపించేశాడు ఆదుర్దాగా—

'ప్రభా! ఇంకనిన్నొదిలిపెట్టను—" అంటూ గులాబీమొగ్గల్లా యున్న ప్రభ పెదవులను చుంబించాడు మెల్లగా—

ప్రిభ చిరునవ్వులు కురిపిస్తోంది—

దేవీ! ఎన్నాళ్ళీప్రవాసమునాకు? నన్నొంటరిగా విడచి పోవ నీమనస్సెట్లు అంగీకరించింది?

ప్రభా! ప్రీతుకువెన్నెలరేయి- అంటూ పాడినగీతం మరచిపోయావా? నీవులేకుండా నా ప్రీతుకెలా వెన్నెలవుతుంది? నువ్వు లేనిదే నాజీవనజ్యోతి ఎలా ప్రకాశిస్తుంది?

"కుమార్! కర్మ—కాలమహిమ- మనల్ని విడదీసింది- విచారించకు- మనచిట్టిహాయిగా ఉందిలే, ఎప్పుడూ—నాన్నేరీ?— అంటూనే పలువరిస్తుంది- త్వరలో కలుసుకోవూ—

"ఇం కెన్నాళ్లలో కలుసుకొంటామూ? దేవీ, ఇప్పుడు నిన్నొదిలి పెట్టను— నేనిప్పుడు జపానువారికి బంధితుడను—

ఏనాడు ఈనంకెళ్ళబంధాలునుంచి ఈబానిస జీవితం విడుతుందో గదా?—'

'కుమార్ ఒర్మాయుద్ధం మొదలు పెడతారట- తప్పక మనకే జయంకలుగుతుంది- మనప్రభుత్వ జయంకోసం—నీకోసం వేయి దేవుళ్ళకును మ్రొక్కుకొన్నా— ధైర్యంతో ఉండు కుమార్—

'ప్రభా, ఎన్నాళ్ళీవంటరిజీవితము అనుభవించను, త్వరలోనే విముక్తియుండంటావా?

"తప్పక- పైనభగవంతుడేయున్నాడు- కుమార్ చిరకాలంలో నేమనం శాశ్వతంగా కల్సుకొంటాము—

'ఎంతశుభవార్త,

'కుమార్ జర్మాయుద్ధపువార్తలు చెప్పవూ—

'మనం శాశ్వతంగా కల్సుకొన్నప్పుడు చెబుతా- ప్రభా ఒక్కతీయని ముద్దు ప్రసాదించవూ. నీఅధరామృతాన్ని చవిచూసి ఎన్నాళ్ళయిందీ—

అంటూ ప్రభని హృదయానికి హత్తుకొన్నాడు—

ఇద్దరూ ముగ్ధులై స్వప్నంలో మునిగి పోయారు—

"కుమార్ తోటయజమానివస్తూన్నాడు- భయపడకు- త్వరలోనే కల్సుకొంటాము- కు—మా—ర్—శె—ల—వు—

అంటూ ప్రభాదేవి మెరుపులాఅదృశ్యమయింది—

"త్వరలోనే నాప్రభనుకల్సు కొంటాను— కలుసు కొంటానని నాదేవి చెప్పింది నాచిన్నారి చిట్టిని త్వరలోనే చూస్తాను—

త్వరలోనే నాదేవి నాహృదయ దేవాలయంలో పునః ప్రతిష్ఠింపబడుతు ది—

కలలుగురించి మనలోయుండే ఆశయాలు, అభిప్రాయాలూ చాలా విచిత్రంగా యుంటాయి—

కొన్నికలలు నిజమవుతాయని గట్టిగా చెప్పేవాళ్ళలో నేనొకడ్ని— అదిన్నీ అదృష్టంమీాద ఆధారపడిందే,

ఆసమయంలో కుమారుబాబు హృదయంలో ఆనందవాహిని పొంగి పొరలిందంటే ఆశ్చర్యం ఏముంది?

భగ్నహృదయులు కల్సుకొంటున్నారంటే ఆనందంకదూ.

అబ్బ కుమార్ బాబు ఎంతతీయటి కలను కన్నాడూ—

నిజంగా అదిదివాస్వప్న మే—

కాదంటారా?

కుమారుని అడగండి— తెలుస్తుంది ఆస్వప్నానందం! !

13

"త్వరలోనే నాకుమారుని కల్సుకొంటాను— నా జీవితాకాశ ములో కుమారు చంద్రుడు ఉదయిస్తాడు త్వరలోనే — —' అంటూ ప్రభాదేవి పలువరిస్తోనే లేచింది—

ఆమె ప్రసవించి అప్పటికి నెలరోజులు పైగా అయింది- కుమారు ప్రతిబింబము ఆశిశువులో అగుపిస్తుంది—

"మీనాన్న త్వరలోనే కల్సుకొంటాను బాబూ!' అంటూ ఆచిన్న కుర్రవానిని ముద్దిడుకొంది ప్రభాదేవి—

'ఏమిటే అమ్మా! నాన్న, నాన్న అంటున్నావే!'' అంటు న్నావ్? అంటూ అమాయకంగా చంద్రప్రభతల్లివద్దకు వచ్చింది—

'అవునమ్మా! నాన్న వస్తారు' అంది ఆనందంతో ప్రభాదేవి—

వెంటనే రోజా; నాన్నొస్తారట— అమ్మచెప్పింది'— అంటూ రోజాతో చెప్పి బలవంతంగా తల్లివద్దకు లాక్కొని వచ్చింది రోజాని చంద్రప్రభ—

నాన్నంటే వారికెంతో సరదా! నాన్న పేరు చెప్పేసరికి ఆపసి కూనగూడా బోసినోరు విప్పాడు.

"ఏవమ్మా రాత్రంతా అలా పలవరించావెందుకూ'

"అంది రోజా—"

'— — —'

ప్రభాదేవి సిగ్గుచే మాట్లాడలేదు—

"కలలు ఏమైనా వచ్చాయా!'' తిరిగి ప్రశ్నించింది నవ్వుతూ రోజా—''

"అవును రోజా! కుమారుని కల్సుకొన్నట్లు'' అంటూ కలవిష యాలన్నీ చెప్పింది—

'మంచిది ప్రభా! నీకలమాత్రం తప్పక జరుగుతూంది''

"అంది రోజా—"

"నిజంగా నారోజా? కలలు నిజమవుతాయంటావా!"

'తప్పకుండా కొన్ని అవుతాయి' అలాఅయితే నేను ధన్యురాలను రోజా!" అంది అర్ధనిమీలిత నేత్రాలతో ప్రభాదేవి—

ఆనందంతో కొన్ని గంటలు గడచిపోయింది—

కుమారుకోసం ఎదురుచూస్తూ కాలంగడుపుతోంది ప్రభ— కలలు నిజమవుతాయా!ఊహుఁ! కలలన్నీ చెదిరిన మనస్సులను మరింత కష్టపెడతాయి- కుమారు తనని ఎలాకళ్ళుకొంటాడు అనే పెద్ద సమస్యే ప్రభకి!

ఒకరోజున రోజాతో తీవ్రంగా వాదించి తానూ రోజాకువలెనే ప్రజాదరణ పొందాలని చెప్పి నర్సుగా చేరిపోయింది.

ఇప్పుడు ప్రభాదేవిని గుర్తించడం చాలాకష్టం?

తలకి తెల్లటి "బఫ్" కట్టుకొని రోగులకు సెంపరేచరుచూస్తు, ఆప్యాయంగా సేవలుచేస్తోంటే— రోగాలు 'ఉఫ్" మంటూ ఎగిరి పోతున్నాయి.

—♦—

౧౪

నడిసముద్రంలో చుక్కానిలేక చిక్కిన నావలాయుంది కుమారు బ్రతుకు—

ఆనాడు కుమారుబాబు ఇంట్లో ఖాళీగా కూర్చొన్నాడు-తాను రంగూన్ వచ్చేటప్పుడు తండ్రి పెట్టెలోనుంచి చెప్పకుండా కొన్ని ఉత్తరాలు తెచ్చాడు. అవి తనతండ్రికీ, ఇందిర అనే యువతికి జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు, వాటివల్లనే తనతండ్రిఇందిరఅనేనర్సును ప్రేమించినట్లును, అటుపైన లోకాపవాదులను భరింపలేక ఇందిరను రంగూన్ పంపించినట్లును, తదుపరి ఇందిర, రోజా అనే పేరుతో నర్సుపని చేస్తు

న్నట్లును తెల్సుకొన్నాడు- కాని? ఈవిషయమై తండ్రిని ఎన్నడూ ప్రశ్నించలేదు—

ఇంతకీ ఆఇందిరఅనే యువతిని తెల్సుకోవచ్చుననే అభిప్రాయంతోనే ఉత్తరాలన్నీ తెచ్చి, వాటిఆధారం వలన ప్రయత్నించి రోజాను కనుగొని స్నేహంచేసాడు— ప్రభాదేవి మొదటి ప్రినవానికి రోజానే పిలిపించాడు— రోజాను తనతల్లిలాగే భావించేవాడు- తన తండ్రికి రోజాకు కల్గిన ఎడబాటు లోలోనే కుళ్ళి కుమిలిపోయేవాడు- పరోముఖంగా రోజాకు తన భావాలను చెబుతూ, ఒకరోజున అసలు రహస్యాన్ని రోజాను అడిగివేశాడు. రోజా ఆశ్చర్యపోయింది- ఈర హస్యం ఇంకెవ్వరికీ చెప్పవద్దని కుమారుకి చెప్పడంవలన, ప్రభాదేవికి కూడా తెలియదు.

♦ ♦ ♦

కాలచక్రం క్రిక్కి-విష గ్గాలలలో ఎన్ని విషాదజీవితాలు నలిగి పోతున్నాయోగదా! మనప్రభుత్వము బర్మాను తిరిగి పొందుటకై యుద్ధాన్ని ప్రకటించింది- కుమారు హృదయంలో ఆనందరేఖలు తాండవించాయి- విజయంచేకూర్చుమని ఎంతో ప్రార్థించాడు. భగవంతుని కుమారు కోర్కెలు నెరవేరేకాలం ఆసన్నమయింది- అతనికి ఒక్కనికే కాదు, దేశమంతా సంతోషించింది- ప్రభాదేవి, రోజాల యొక్క ఎండిపోయిన ఆశాలతలు చిగిర్చాయి—

పీనుగపెంటలు — నెత్తురేరులు — భీకరయుద్ధంజరిగింది- అయినా ఏంలాభం? ఎంతోనష్టంకలిగింది దేశానికి- ఎంతోమంది భారతవీరులు మృత్యుదేవతా రథచక్రాలక్రింద నలిగిపోయారు- పెక్కుమందికి గాయాలుతగిలాయి- మొత్తానికి బర్మా తిరిగిలభించింది- మిత్రమండలివారు ధైర్యసాహసాలతో పోరాడి జపానువారిని ఓడించారు- విజయం లభించింది, దేశమంతా ఆనందోద్రేకంలో మునిగిపోయింది,

కుమార్‌బాబు ఇదేసమయమని భగ్నహృదయాన్ని గుప్పెట

లో పట్టుకొని రైలుఎక్కాడు, ఎక్కడకువెళ్ళడం? అనేసందేహంకలిగిం ముందుమద్రాసుచేరి అటుపైనరాజమండ్రి చేరుదామనిబయలుదేరాడు. పిచ్చివాడిలా ఎన్నోరోజులు రైలులో ప్రయాణంచేసాడు. మరిమద్రాసుకు ఎప్పుడుచేరుతాడో?

ఇక్కడ నర్సు ప్రభాదేవిజీవితం కొంతతిలకిద్దాము—

జనరల్ హాస్పిటలులో నూరుమొదలు నూటప్ఫైవరకు ఓవార్డు ఆవార్డులో అరడజనునర్సులు పనిచేస్తూయుంటారు. వారిలో ప్రభాదేవి ఒకతె! ఆవార్డుకి ఓహెడ్ నర్సుయుంది, ఆమెయేరోజా! ఇలా నర్సు ప్రభాదేవి, హెడ్‌నర్సు రోజా ఆనందంగా కుమార్ బాబుకోసంఎదురు చూస్తూ కాలంగడుపుతున్నారు—

తను ఎలారోజాచే రక్షింపబడిందో ఆవిధంగానే కుమార్ కూడ రక్షింపబడి ఎప్పటికైనా తనని కలుసుకుంటాడనే ఆశతోనే ప్రభాదేవి పగటికలలు కంటోంది—

కుమార్ బాబు ఆరోజుననే సెంట్రల్ స్టేషనులో బండిదిగాడు. ఎటుపోవడానికీ తోచటంలేదు, ఆతనికి మద్రాసు పాతపట్టణమేగాబట్టి జంకూ గొంకూ లేకుండా సర్దార్ భవనానికి బయలుదేరాడు, నీరసంగా యుండటంచేత కాళ్ళు తడబడుతున్నాయి, అలాగే సామానులతో ట్రాముఎక్కుదామని వస్తున్నాడు. ఎదురుగా జనరల్‌హాస్పిటలు అవుపించింది, ఒకవేళ రోజా ఇక్కడుంటుందేమో? అనేఆలోచనలతో దిక్కులు చూడసాగాడు.

దాదాపు జనరల్‌హాస్పిటలులో వెయ్యిమంది నర్సులుండవచ్చును. అందులో రోజాఎవతో? ఎవర్నడిగితే ఎవరుచెబుతారు? ఇలాతటపటాయిస్తున్నసమయంలో "రంయ్" మంటూ ఓమిలటరీలారీయొక్క నాల్గుచక్రాలకు మధ్యగావుంటుతాయికి ఆకర్షించిన ఇనుపముక్కలా లాగివేయబడ్డాడు.

"కర్ — కర్!మంటూ బ్రేకు వేసాడు డ్రైవరు- ఇంకేముంది! స్పృహ తప్పి శవంలాపడిపోయాడు.

"యాక్సిడెంట్" అంటూచేరారు జనమంతా- ఎక్కడట్రాఫిక్ అక్కడే ఆగిపోయింది- కుమారుకి తలమీద బలమైనగాయంతగిలింది, అదృష్టవంతుడు దగ్గరగా జనరల్‌హాస్పిటలు యుండబట్టి వెంటనే అక్కడకుచేర్చేసారు. డాక్టర్లుకట్లుకట్టారు, ఆగాయంవల్ల కళ్ళకూ కొంతఅపాయం కలిగిందిగాబట్టి కళ్ళకీకట్లుకట్టారు, వెంటనే అదృష్టవశాత్తు రోజాయున్న వార్డుకే చేర్చబడ్డాడుకుమారు

నేనెలావచ్చాను సిస్టర్? అడిగాడు కుమారుబాబు నర్సుని—

పాపం, ప్రభాదేవి ఎన్నిసార్లుచెప్పినా విశ్రాంతి తీసుకోకుండా నర్సుని వేడించుకొని తన్నాడు—ప్రభరోజాతో రిపోర్టుచేసింది— ఆతని కోర్కెలన్నీ భయపడకుండా తీర్చమంది——

'నర్సే?—అంటూ పిలిచాడు

"ఏంకావాలి మిస్టర్! .. అందిప్రభాదేవి"

'నేనెలావచ్చానో చెప్పు!—చేతులు పట్టుకొని ప్రాధేయపడ్డాడు

జరిగిన సగతంతా చెప్పింది ప్రభాదేవి—

'ఆఁ ప్రభా: నువ్వేనానర్సు—' అంటూ పిచ్చికేక వేసాడు— రోజా కుమారుబాబుని ఓదార్చింది—

ఆహా వారి ప్రేమలత ఎలాచిగిర్చిందోమరల—

వారందరూ ధన్యజీవులు కదా?

కుమారుబాబు హాస్పిటల్ లోంచి డిస్‌చార్జి అయిపదిరోజులయింది. రోజాను పట్టుబట్టి రాజమండ్రి ప్రయాణానికి వప్పించాడు— ఆమెనిరాకరణకు కారణం ప్రభాదేవికి ఇప్పటికినీ అర్థంకాలేదు—

ఇంటిముందు జట్కా ఆగడంలక్ష్మణరావుగారు గుర్తించారు— ఎవరో రోగుల తాలూకు మనుష్యులు వచ్చారని భ్రమపడ్డారు— ఒక్కసారి ఆయనకళ్లు జిగేల్‌మన్నాయి—తానుచూస్తున్నది కలేమో అనుకొన్నాడు—అనుకోకుండా కుమారుదిగితే ఆతండ్రికి ఆశ్చర్యం

కాదూ ఇన్నాళ్ళూ ఎవరికోసమైతే తపించిపోయి జీవిస్తున్నారో వారే వచ్చినప్పుడు ఆనందం ముండదూ?

"నాన్నా రోజాకూడా వచ్చింది—" అనేసరికి తెల్లబోయి, వీధిలోకి చూసారు—రోజానిలువబడియుంది—

ఇందిరా ఎంతమారిపోయ్యావ్ అబ్బ—"—అంటూ లక్ష్మణ రావుగారు రోజాను హృదయానికి హత్తుకున్నారు—

అందరూ విచిత్రగాథల రూపకంగా జరిగినవన్ని చెప్పుకొన్నారు—రెండు గంటలకాలం అందరూ ఆనందంలో మునిగిపోయారు— వెంటనే ఈవార్త మధుసూధనరావు గారికి తెలియపరిచారు—అంతా రెక్కలు కట్టుకొని వాలిపోయారు ఇక్కడికి,—

"కుమారు ప్రభాదేవి ప్రేమికులు?

ఇందిరా లక్ష్మణరావుగారూ ప్రేమారాధకులు!

కాలం గడచిపోతోంది- కవికుమారుడు మనమోహన్ ఒక నవలవ్రాద్దామని ప్రారంభించాడు- రెండుమూడు పరిచ్ఛేదాలు అయింది—

"మోహన్; ఏమిటీ బ్రహ్మవ్రాత గోజూ?" అన్నారు కుమారు ప్రభాదేవి—

'నవలవ్రాస్తున్నానే? అన్నాడు మోహన్—

'కొంపతీసి మాకథ కాదుగదా?' ఆదుర్దాగా అడిగాడు కుమారు—

'నవల పేరేమిటి అన్నయ్యా? అడిగింది ప్రభ—

"మీజీవితకథ, కథావస్తువుగా తీసుకొని వ్రాస్తున్నా- నవల పేరు ప్ర—భా—వ—తి' అన్నాడు చిరునవ్వులు నవ్వుతూ—

'హాయ్, హాయ్, యౌవ్వనమేహాయి?" అంతేగా సృష్టిసహజం కలవు—? ? ?

సంపూర్ణము.

శ్రీనివాసాప్రెస్, రాజమండ్రి అక్టోబరు 1945—1000,